APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 25-01-2025 | సంపుటి : 15 | సంచిక : 192 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఉత్తమ ఉద్యోగులు వీరే.. 2లో



వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు 2లో



## కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. కెసిఆర్ సిఎం
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల- నీలగిరివార్త :** కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల

మిగతా 2వ పేజీలో...

# షికారువాలా!

## తెలంగాణలో మళ్లీ వలసల పర్వం షురూ!

- పార్టీ మారనున్న మాజీ మంత్రి?
- కరీంనగర్‌లోనూ జంప్‌జిలానీలు
- బీఆర్ఎస్ వీడనున్న కీలక నేత
- బీజేపీలోకి మరో పదిమంది
- గులాబీదళంలో గుబులు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో వలసల పర్వం మళ్లీ మొదలైందా? చాలా కాలం గ్యాప్ తరువాత నేతల జంపింగ్స్ మళ్లీ మొదలవనున్నాయా? అంటే పరిస్థితులు అవుననే సమాధానం చెబుతున్నాయి. నిన్న మొన్నటి వరకు పలువురు నేతలు బీఆర్ఎస్, బీజేపీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఇప్పుడు రూట్ మ్యాప్ మారింది. అధికార పార్టీలో కాకుండా బీజేపీ వైపు ఇంట్రస్ట్ చూపుతున్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగలనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. పట్టణానికి చెందిన కీలక నేత సహా మరో 10 మంది బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారట. ఇందుకోసం ముహూర్తం కూడా సిద్ధం చేసుకున్నారట. మరి బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లే ఆ కీలక నేతలు ఎవరు? కరీంనగర్ పొలిటికల్ అడ్డాలో అసలేం జరుగుతోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం పాలవడం, కాంగ్రెస్ విజయం సాధించడం జరిగిపోయాయి. మెజార్టీ మార్క్ కంటే ఒకటి రెండు ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎక్కువ గెలిచిన కాంగ్రెస్ తన ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే ఇతర పార్టీల ఎమ్మెల్యేలకు గాలం వేయక తప్పలేదు. ఆ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన

మిగతా 2వ పేజీలో...



### పార్టీ మారనున్న మాజీమంత్రి?

**అప్రమత్తమైన కేసీఆర్!**

తెలంగాణ రాజకీయాల్లో ఏ నేత ఎప్పుడూ ఏ పార్టీలో ఉంటారో? తెలియని నేపథ్యం. ఈరోజు ఈపార్టీలో ఉన్న నేత మరో రోజు మరో పార్టీ కండువాతో కనిపిస్తున్నారు. అధికారమే పరమావధిగా భావిస్తుండడంతో ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు తమ నాయకులను కాపాడుకునేందుకు ఆపసోపాలు

మిగతా 2వ పేజీలో...

## వచ్చీరాగానే వచ్చిరాని పేచీలు!

### సీఎం రేవంత్‌రెడ్డికి సమస్యల స్వాగతం

- విదేశీ నుంచి దిగగానే రేవంత్‌కు తప్పని చికాకులు
- దావోస్ పెట్టుబడుల సమీకరణ సంబరాల్లో కాంగ్రెస్
- మరోవైపు పార్టీకి పంటికింద రాయిలా అంతర్గత సమస్యలు
- యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ వాతావరణం
- పార్టీలో పదవుల కోసం చొక్కాలు పట్టుకొని గలాటా
- పటాన్‌చెరు ఎమ్మెల్యే కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తున్నాడన్న ఆరోపణ
- పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ పార్టీ శ్రేణుల ధర్నా
- మరింత చికాకుపెట్టే అంశంగా గ్రామసభలు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో పెట్టుబడుల సమీకరణలో సరికొత్త రికార్డులు నెలకొల్పిందని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసిందని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే! ఇదంతా కాంగ్రెస్ పార్టీ సంతోషంగా పంచుకోవాల్సిన విషయం అయితే, మరోవైపు కాంగ్రెస్ పార్టీకి పంటికింద రాయిలా మారే పరిణామాలు రాష్ట్రంలో చోటుచేసుకుంటున్నాయి. సీఎం రేవంత్ స్విట్జర్లాండ్ టూర్ సమయంలో ఆయన్ను చికాకు పెట్టే పరిణామంగా కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు మారిపోయాయి. యూత్ కాంగ్రెస్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అత్యున్నత కార్యాలయమైన గాంధీ భవన్‌లో బుధవారం ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే! యూత్ కాంగ్రెస్ సమావేశంలో రెండు వర్గాలుగా విడిపోయిన నేతలు పార్టీలో పదవుల కోసం ఏకంగా చొక్కాలు పట్టుకొని బాహాబాహీకి దిగారు. ఇరు వర్గాల నేతలు

మిగతా 2వ పేజీలో...

## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

- నేరుగా అర్ధరాత్రి ఢిల్లీకి చేరిక
- కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ
- సాయంత్రం విజయవాడకు చేరుకున్న సిఎం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నార్త్‌బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బ్జడెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు. వైజాగ్ స్టీల్‌ఎ÷-లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం.
ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం ద్వారా భారీగా పెట్టుబడుల ఆకర్షణ కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగిసింది. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వివిధ రంగాలకు చెందిన సుమారు 15 అత్యున్నత వాణిజ్య సంస్థల ప్రతినిధులతో

మిగతా 2వ పేజీలో...

## 20 లక్షల ఇండ్లు ఇవ్వండి!

- ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి






**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతుభరోసాకు నిధులు సమీకరణ

2లో

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది.

## ప్రైవేటు స్కూళ్ల ఫీజులకు కళ్లెం!

- నియంత్రణకు ముసాయిదా బిల్లు
- ప్రభుత్వానికి సమర్పించిన ఆకునూరి మురళి



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణపై ముసాయిదా బిల్లు సిద్ధమైంది. ఈ మేరకు ముసాయిదా బిల్లును విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఫీజుల నియంత్రణ కమిషన్ ఏర్పాటుకు విద్యా కమిషన్ సిఫార్సు చేసినట్టు సమాచారం. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ట్యూషన్ ఫీజులు తల్లిదండ్రులను బెంబేలెత్తిస్తున్నాయి. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం, యాజమాన్యాలు ఏటా సగటున 10-15 శాతం పెంచుకుంటూ పోతుండటంతో ప్రధానంగా చిరుద్యోగులు, మధ్య తరగతి కుటుంబాలకు పెను భారంగా మారాయి. జీవో 91 ప్రకారం కలెక్టర్లు ఛైర్మన్‌గా ఉండే జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ (డీఎఫ్ఆర్‌సీ)లకు నియంత్రించే అధికారం ఉందని గతంలో భావించే వారు. అయితే డీఎఫ్ఆర్‌సీలకు ఆ అధికారం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కమిటీలకు మాత్రమే అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు 2016 సెప్టెంబరు 19న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఫీజుల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారీ బాధ్యతను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి అప్పగించింది. ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులకు టీఏఎఫ్ఆర్‌సీ ఉన్నట్లుగానే రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని నియమించాలని, దానికి హైకోర్టు విశ్రాంత జడ్జి ఛైర్మన్‌గా ఉండేలా ప్రభుత్వానికి

మిగతా 2లో...

## వరంగల్ బల్దియాలో హల్‌సెల్!

- కార్పొరేటర్లకు స్మార్ట్ ఫోన్లు కానుక
- 270 ఫోన్లు కొన్నట్లు ప్రచారం
- మేయర్ కనుసన్నల్లోనే పంపిణీ?
- డబ్బు ఎవరిచ్చారు? ఎవరు కొన్నారు?

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :** మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె అన్నట్లు ఉంది వరంగల్ మహానగర పాలక సంస్థ తీరు. అభివృద్ధి పనులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు, కాంట్రాక్టర్ల బిల్లులకు డబ్బులు లేవని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కార్పొరేటర్లకు స్మార్ట్‌ఫోన్లు కానుకగా అందజేసిన వ్యవహారంపై బల్దియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తం 270 స్మార్ట్‌ఫోన్లు కొనుగోలు చేసినట్లు చర్చ జరుగుతుండగా, 66మంది కార్పొరేటర్ల చేతికి మాత్రం సెల్‌ఫోన్లు అందించినట్లు జీడబ్ల్యూఎంసీలో చెవులు కొరుక్కుంటున్నారు. ఒక్కో ఫోను 30వేలు ఖరీదు చేస్తుందని తెలుస్తోంది. అయితే, బల్దియా ఖజానాలో డబ్బులు లేక కార్పొరేషన్‌కు చెందిన పలు వాహనాల రిపేర్లు చేయాలని స్థితి నెలకొందనే వాదనలు వినిపిస్తున్నాయి. కనీసం వంద రూపాయల మరమ్మతుకు కూడా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు చర్చించుకుంటుండగా, సెల్‌ఫోన్లకు లక్షల్లో డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజాధనం దుబారా చేస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మేయర్ నిర్ణయం

మిగతా 2వ పేజీలో...





## పాఠశాల భవనం ప్రారంభోత్సవం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ విద్యతో మాత్రమే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు అని అన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు శ్రమించాల్సిన అవసరం లేదని ఏకాగ్రతతో చదుకోవాలని అందుకు గురువుల తోడ్పాటు ఎంతో అవసరం అని అన్నారు. పాఠశాల భవనం నిర్మాణంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. పిల్లలు చెట్ల కింద చదువుతున్నారని గ్రామస్తులు టీచర్ల వినతి మేరకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి నూతన భవనం నిర్మాణం చేశారని ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ దీపక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి ఇల్లందు క్లబ్ ఎదుట శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. ఈ ఘటన పై పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని యాపల్ ఏరియాలో నివసిస్తున్న పిల్లలమర్రి లలిత కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తోందని తెలిపారు. రోజువారీగా శుక్రవారం ఉదయం కాయగూరలు తీసుకొని రోడ్డు దాటుతున్న క్రమంలో మంచిర్యాల మిదిగా బెల్లంపల్లికి వెళుతున్న టి ఎస్ 29 టి బి 9963 నెంబర్ గల లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మహిళను ఢీకొట్టడంతో లలిత అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతురాలి కుమారుడైన నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



## సాధన ప్రారంభం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ను కలిసి వినతి పత్రాలు సమర్పించారు మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ బృందం. ఎన్నికలు జరిపించాలని, పాలకవర్గం ఏర్పడే విధంగా చొరవ చూపాలని సాధన కమిటీ సభ్యులు కేంద్ర మంత్రితో పాటుగా ఎంపీకి విన్నవించారు. పాలకవర్గం లేక పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగడం లేదని ఎన్నికలు లక్ష్యంగా సాధన కమిటీ బృందం హస్తినకు వెళ్లి సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికలు జరిపించాలని కోరేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ పెద్దల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల సాధన కమిటీ కన్వీనర్ అందుగుల శ్రీనివాస్, కో కన్వీనర్ మేడిపల్లి సంపత్, దీవి దీక్షితులు, బండారి సూరిబాబు,మాయా రమేష్, కొంగల తిరుపతి రెడ్డి, ఓ రాజశేఖర్, మద్ది శంకర్, సంజీవరావు, ఆర్ వెంకన్న, ఈశ్వర్, ఓ రాయమల్లు, అఖిలేష్ పాండే, మాయ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగులు వీరే..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా గణతంత్ర దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియా నుండి 13 మంది ఉత్తమ ఉద్యోగులును ఎంపిక పై ఏరియ పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉత్తమ సింగరేణియన్'గా సయ్యద్ అబ్బాస్ కొత్తగూడెం ఏరియాలో గల ప్రకాశం స్టేడియంలో జరగబోయే వేడుకలలో సంస్థ అధినేత సి %ఒ% యం.డి.ఎన్. బలరాం చేతుల మీదుగా బహుమతి అందుకొనునట్లు తెలిపారు. ఏరియాలో వివిధ క్యాటగిరీలో విధులు నిర్వహిస్తున్న 12 మంది ఉద్యోగులైన ఏ.శ్రావణ్ కుమార్, దుర్గం రాజేష్, ఎన్ సుభాష్ చంద్రబోస్, గుగులోతు సురేష్, లీనాల వెంకటయ్య, కదారి శ్రీనివాస్, ఎం.డి చాంద్, బండారి తిరుపతి. జి శ్రీనివాస్, కే.రమేష్, సి.హెచ్. రమేష్, కొండు శేషన్ కుమార్ లకు మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి. దేవేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరుగుతోందని తెలిపారు.



## మంద కృష్ణ మాటే వేద వాక్కు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో చెన్నూర్ మాదిగ దళిత్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయాలని సంఘం యువకులు గ్రామ పట్టణ నియోజకవర్గ స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా మాదిగ దళిత్ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు కాంపల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు మంతెన సదానందంలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి ఏడున హైదరాబాద్ వేదికగా లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. వేలి వాడల నుండి వెయ్యిలాదిగా దళిత బహుజన ప్రజలు పాల్గొననున్నారని మంద కృష్ణ మాటే వేద వాక్కుగా ప్రజా ప్రవాహం మొదలు కానుందని అన్నారు. పట్టణ మండల స్థాయిలో ఇప్పటికే అవసరమైన డప్పులు వాహనాలను సిద్ధం చేసుకున్నారన్నారు. శుక్రవారం మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో సమావేశ మైన దళిత ఆత్మీయత కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సారంగం, కంబాల రాజనర్సు, రామంచ తిరుపతి, వేల్పుల కిరణ్, చొప్పదండీ స్వామి, నిట్టూరి రాంబాబు, ముల్కల రమేష్, శెనిగరపు రాజ్ కుమార్, బిదునూరి శంకర్, రవి, పౌర హక్కుల సంఘం నుంచి సారయ్య సాగర్, ఉప్పులేటి నరేష్, తుంగపిండి శంకర్, మిట్టపల్లి బాపు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతుభరోసాకు నిధులు సమీకరణ

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం




ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్?లో బ్లాక్‌చేస్తున్నారు.

## కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి..

పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడుప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయ న్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷-డడెక్కలేదన్నారు. తెలం గాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపో యాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహా లక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.

## పార్టీ మారనున్న మాజీమంత్రి?

మొదటిపేజీ తరువాయి..

పడాల్సి వస్తోంది.తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటి 10 ఏళ్లు అధికారాన్ని అనుభవించిన భారతీయ రాష్ట్ర సమితి ప్రతిపక్షాలు లేకుండా చేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు సామ,దాన,భేద,దండోపాయాలను ప్రయోగించింది.ఒకానొకసమయంలో తెలంగాణలో ప్రజాపక్షంగా నిలబడి వాయిస్ వినిపించే బలమైన నాయకులు లేకుండా పోయారు. అయితే రాజకీయాలు ఎల్లప్పుడూ ఒకే విధంగాఉండవు.కాలంమారింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఇప్పుడు తమ పార్టీకి చెందిన నేతలను కాపాడుకోవాల్సిన స్థితికి బీఆర్ఎస్ చేరిపోయింది. గడిచిన ఎన్నికల్లో గెలిచిన ఎంతోమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ఉన్న కీలక నేతలను కాపాడుకునేందుకు కేసిఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ సర్వశక్తులూ వడ్డాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు ఏ నేత పార్టీమారుతారో?తెలియక వారంతా ఆందోళన చెందుతున్నారు. ఈక్రమంలోనే మరో కీలక నేత పార్టీ మారతారన్నచర్చజోరుగాసాగుతోంది బీఆర్ఎస్ లో కీలక నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గోడ దూకేందుకు సిద్ధపడుతున్నారు అన్న వార్తలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ అంతర్గత చర్చల్లోనూ ప్రస్తుతం ఇదే టాపిక్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నగర పరిధిలోని సనత్‌నగర్ నియోజకవర్గ నుంచి వరుసగా విజయాలు దక్కించుకుంటూ వస్తున్న ఆయన భారతీయ రాష్ట్ర సమితి హయాంలో మంత్రిగానూ చక్రం తిప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత తలసాని పెద్దగా యాక్టివ్ పాలిటిక్స్ లో కనిపించడం లేదు. దీంతో తలసాని పార్టీ మారుతారు అన్న ఊహాగానాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. వాస్తవానికి కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కేసులు నమోదైనప్పుడు కూడా తలసాని శ్రీనివాస్ యాదవ్ పెద్దగా స్పందించలేదు. అప్పటికే ఆయన పార్టీ మారేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు నేపథ్యంలోనే ఆయన స్పందించలేదన్న ప్రచారం జరిగింది. ఇప్పుడు కూడా ఆయన పార్టీలో యాక్టివ్‌గా లేకపోవడంతో ఆయన పార్టీమారడం ఖాయంగా చెబుతున్న నేపథ్యం. గతంలో ఆయన టీడీపీలో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణలో టీడీపీ భవిష్యత్తు లేదని గుర్తించి భారతీయ రాష్ట్ర సమితిలో చేరిపోయారు. అయితే చంద్రబాబు నాయుడు తెలంగాణ తెలుగుదేశం పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో ఆయన మళ్ళీ తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఏపీలో తెలుగుదేశం అధికారంలో ఉంది.ఈ నేపథ్యంలోనే తెలంగాణ తెలుగుదేశంలో చేరడం ద్వారా కీలక నేతగా ఉండవచ్చు అన్నఆలోచనలోఉన్నట్లు తెలుస్తోంది అందుకు అనుగుణంగానే కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెబుతున్నారు. పార్టీ మారితే తెలంగాణ టీడీపీ పగ్గాలు తనకు దక్కుతాయని భావిస్తున్న తలసాని అందుకు అనుగుణంగానే సైలెంట్ గా చర్చలు జరుపుతున్నట్లు చెబుతున్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ దృష్టికి కూడా వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు తలసాని వ్యవహారం లో స్పందించకూడదని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. సమయం వచ్చినప్పుడు దీనిపై స్పందించేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ మారకుండా ఉండేందుకు అనుగుణంగా కేసీఆర్ మాటగా తలసానితో సన్నిహితంగా ఉండే కొందరు నేతలతో రాయబారాన్ని పంపించినట్లు చెబుతున్నారు. వారితో మాత్రం తాను పార్టీ మారడం లేదని తలసాని చెప్పినట్లు తెలుస్తోంది. కానీఅంతర్గతంగాఆయన సాగిస్తున్న ప్రయత్నాలు విషయం కేసీఆర్ దృష్టికి వచ్చిందని ఆ పార్టీ వర్గాల బోగట్టా! మరి తలసాని శ్రీనివాస్ యాదవ్ భారతీయ రాష్ట్ర సమితిలో ఉంటారా?గోడ దూకి తెలంగాణ తెలుగుదేశానికిఆయువుపోసేందుకు సంసిద్ధులవుతారా?చూడాల్సి ఉందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## వచ్చీరాగానే వచ్చిరాని పేచీలు!

మొదటిపేజీ తరువాయి..

కొట్టుకున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని ఆందోళనలు జరుపుతూఓ వర్గం నిరసన తెలపగా మరో వర్గం ప్రతిఘటించింది. పోలీసులు ఘర్షణకు దిగిన ఇరు వర్గాలను చెదరగొట్టే వరకు పరిస్థితి చేరిపోయింది. కొత్తగూడెం కాంగ్రెస్ నేతలు చేసిన ఈ ఉద్రిక్త పరిస్థితుల ఉదంతం మరువక ముందే సరిగ్గా ఇలాంటి పరిస్థితే మరో ఎమ్మెల్యే విషయంలో ఎదురైంది. హైదరాబాద్ సమీపంలోని పటాన్‌చెరులో ఊహించని రీతిలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు రచ్చ రచ్చగామారాయి. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన సంగతి తెలిసిందే. ఐతే ఎమ్మెల్యేనుకాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలంటూపటాన్ చెరు ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేపట్టాయి.సేవ్ కాంగ్రెస్ పార్టీ మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, భూకబ్జాకోరు మహిపాల్ రెడ్డి గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. ప్రధాన రహదారిపై మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను తగలపెట్టే క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఉన్న గులాబీ కుర్చీలను పగలకొట్టి, కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో పెట్టడానికి కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నించాయి. తమ ఆందోళనలపై పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు స్పందిస్తూ పాత బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. అసలైన కాంగ్రెస్ వాదులను అణిచివేస్తూ,పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ శ్రేణులు ఈ ఆందోళన చేపడుతున్నాయని తెలిపారు. దీంతో ఈ నియోజకవర్గం ఒక్కసారి గా వార్తల్లోకి ఎక్కింది. కాగా, ఓ వైపు సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడుల వేటలో ఉంటే మరోవైపు కాంగ్రెస్ నేతలు ఇలాఅంతర్యుద్ధంలో పడిపోయారని చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ స్విట్జర్లాండ్ నుంచి వచ్చీ రాగానే మరిన్ని చికాకుపెట్టే అంశాలుగా రసాభాసగా మారిన గ్రామసభలు పార్టీ అంతర్గత విభేదాలు రచ్చరచ్చ గా మారిపోయాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## 20 లక్షల ఇండ్లు ఇవ్వండి!

మొదటిపేజీ తరువాయి..

-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

సమావేశమయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా గడిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అందుకు అనువైన పరిస్థితులను వివరించారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత దిల్లీకి చేరుకున్నారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందు వరకు సీఎం వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం చర్చలు జరిపారు. ప్రఖ్యాత పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్ ఛైర్మన్ ఆండ్రీ హాఫ్‌మన్‌తో సమావేశమయ్యారు. యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్‌తోనూ భేటీ అయ్యారు. దావోస్‌లో 4 రోజులపాటు వివిధ రంగాలకు చెందిన వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం తీసుకొచ్చిన పాలసీల గురించి చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలు.. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాల గురించి వివరించారు. ఇక్కడి అనుకూల పరిస్థితులను స్వయంగా వచ్చి పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఢిల్లీలో ఆయనకు మాజీ ఎంపి కంభంపాటి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. మంత్రి కందుల దర్గేశం ఘనంగా స్వాగతం పలికారు.





## ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆశీస్సులు అందుకున్నారు. ఎంపీ రవిచంద్ర తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ని శుక్రవారం సాయంత్రం కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

## షికారువాలా!

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఎమ్మెల్యేలే కాదు.. బీఆర్ఎస్ చాలా మంది ముఖ్య నాయకులు సైతం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈ కప్పదాట్లకు కాస్త బ్రేక్ పడింది. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ అగ్ర నాయకులు, క్షేత్ర స్థాయి నాయకులు సైతం ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్నారు. ఈ ఉత్సాహంతోనే నెక్స్ట్ ప్రభుత్వం మాదేనంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రకటనలు కూడా ఇచ్చేస్తున్నారు. ఇలాంటి సమయంలో కరీంనగర్ అడ్డాగా బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగనుందనే ప్రచారం జరుగుతోంది.

**కరీంనగర్ మేయర్ సునీల్ రావు బీజేపీలో చేరేందుకు సిద్ధం**

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, కరీంనగర్ మేయర్ సునీల్ రావు.. బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారట. ఇందుకోసం ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యిందట. మేయర్ సునీల్ రావుతో పాటు.. కరీంనగర్‌కు చెందిన పది మంది కార్పొరేటర్లు సైతం బీజేపీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో శనివారం నాడు మేయర్ సునీల్ రావు సహా 10 మంది కార్పొరేటర్లు బీజేపీలో చేరుతారని కరీంనగర్ పొలిటికల్ అడ్డాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదే గనుక జరిగితే కరీంనగర్ గడ్డ మా అడ్డా అని చెబుతున్న బీఆర్ఎస్ శ్రేణులకు గట్టి దెబ్బ తగిలినట్లే అవుతుంది.

## ప్రైవేటు స్కూళ్ల ఫీజులకు కళ్లెం!

మొదటిపేజీ తరువాయి..

సిఫారసు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్‌కు హైదరాబాద్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్(హెచ్ఎస్‌పీఏ) విన్నవించింది. ఈ మేరకు సంఘం సంయుక్త కార్యదర్శి వెంకట్, ఇతర ప్రతినిధులు ఇటీవల కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యుడు ఆచార్య పీఎల్ విశ్వేశ్వర్‌రావులకు వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుకోవడం కాకుండా ఇంజినీరింగ్ కళాశాలల తరహాలో మూడేళ్లకోసారి ఆడిట్ నివేదికలను పరిశీలించి మాత్రమే పెంపును నిర్ణయించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 2009 నుంచి ఫీజుల నియంత్రణపై వచ్చిన జీవోలు, ఆదేశాలు, హైకోర్టు కార్యకలాపాలు తదితర వాటితో కూడిన పుస్తకాన్ని అందజేశారు.

## వరంగల్ బల్దియాలో హల్‌సెల్!

మొదటిపేజీ తరువాయి..

మేరకే కొనుగోలు చేశారా? లేదంటే ఇటీవల నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో ఏవైనా అవకతవకలు జరిగినందుకు ప్రతిఫలంగా టెండర్‌దారులు కానుకగా అందజేసి ఉంటారా? అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ సెల్‌ఫోన్ల వ్యవహారం శుక్రవారం నగరంలో హల్‌చల్ చేసింది.

## తిరుమలలో దాతల గృహాలకు వ్యక్తిగత పేర్లు మార్పు

**తిరుమల - నీలగిరివార్త :** తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాలకు గతంలో ఆయా సంస్థలు, వ్యక్తుల పేర్లు ఉండగా వాటిని మార్చాలని తితిదే ధర్మకర్తల మండలి నిర్ణయించింది. మొదటగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తితిదే బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల విరాళంతో నిర్మించిన లక్ష్మీ వీపీఆర్ భవనం పేరును లక్ష్మీ భవన్‌గా మార్చారు. ఇదే తరహాలో తిరుమల వ్యాప్తంగా దాతల సహకారంతో నిర్మించిన 45 అతిథి గృహాలకు వ్యక్తిగత పేర్ల స్థానంలో ఆధ్యాత్మిక, ధార్మిక పేర్లను పెట్టనున్నారు. ఇప్పటికే పలువురు దాతలు ఇందుకు అంగీకారం తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 25-1-2025





## ఉద్యోగ మేళాకు స్పందన



**కరీంనగర్ , జనవరి 24 (నీలగిరి వార్త):**
నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. బీజెడ్ ఫిన్సర్స్ కంపెనీ ప్రతినిధులు హాజరై డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాలో 50 మంది అభ్యర్థులు పాల్గొనగా, 15 మంది అభ్యర్తులు షార్ట్ లిస్టుకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి వరలక్ష్మి, టీఎస్కేసి కో-ఆర్డినేటర్ డాక్టర్ డి శ్రీనివాస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ ఇస్రా షేక్, మేనేజర్ కె లహరి, జి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమంలో నిత్య అన్నదానం

**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 24.**



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, వై. చెర్లోపల్లి గ్రామం, మోట్ల మల్లికార్జున పురము, కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమం శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు, శివ స్వాములు, పాదాచార్యులు, యాత్రికు లు సద్వినియోగం చేసుకుంటున్నారు. కావున భక్తులు, ధర్మదాతలు, కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమము అన్నదానం కొరకు సహాయ సహకారాలు, ధన రూపేనా, వస్తువు రూపేనా, దాతలు సహాయ సహకారాలు అందించాలని ఆశ్రమం కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గంటవాని పల్లె గ్రామ సర్పంచ్ ఎక్కండి. వెంకటేశ్వర్ రెడ్డి, అల్లు రామకోటిరెడ్డి, దొందేటి. వెంకటేశ్వర్ రెడ్డి, దొందేటి. లింగారెడ్డి, బట్టు. శివారెడ్డి, భక్తులు, కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమం కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి , డ్రైనేజీ, రోడ్డు, సమస్యలను పరిష్కరించాలంటూ ఎలక్షన్ బాబుకు వినతి పత్రం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 24.**
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాలోని బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా. లోకేష్, జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరి క్షన్ బాబుకు దోర్నాలోనీ పాత పోస్ట్ ఆఫీస్ బజారు నివాసులు, నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతు న్నామంటూ మహిళలతో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఎలక్షన్ బాబుకు గురు వారము వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ 60 మీటర్ల పొడవు కొత్తగా రోడ్డు నిర్మిస్తానని అన్నారు. త్రాగునీటి సమస్యను దోర్నాల మేజర్ పంచాయితీ కార్యదర్శికి చెప్పి వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. డ్రైనేజీకి నిధులు మంజూరు చేయించి డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, చెడిపోయిన బోరు మోటర్ రిపేర్ చేయించి, పగిలిపోయిన పైపులను తీసివేసి, కొత్త పైపులను, వేయించి, నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అని ఎస్. సుభాని, మహబూబ్ బాషా, మహమ్మద్ గౌస్, ఇస్మాయిల్,మహిళలు శుక్రవారం తెలిపారు.

## ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌కు దొండేటి నాగేశ్వరరెడ్డి ఘన సన్మానం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 24.**
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, వైఎస్ఆర్సిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమితులైన, ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామం, దొండేటి. నాగేశ్వర రెడ్డి శుక్రవారం ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ నివాసం హైదరాబాదులో మర్యాదపూర్వకముగా కలిసి పూల మాలలతో, శాలువలతో, బుక్కెలతో, ఘనంగా సన్మానించారు. దొండేటి. నాగేశ్వరరెడ్డి కి ప్రకాశం జిల్లా, ఐటి విభాగం, జిల్లా అధ్యక్షుడిగా పదవి రావడానికి సహకరించిన, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ కు, ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు డాక్టర్, చే వి రెడ్డి. భాస్కర్ రెడ్డి కి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్,బూచేపల్లి. శివ ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకులు, అంబటి.జయసింహారెడ్డి, అల్లు. సదాశివారెడ్డి, అల్లు. నరేందర్ రెడ్డి, గాలి.యోగేశ్వర్ రెడ్డి, వెన్న. కాశీశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

### 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముందుగా పేదలకు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మొదటి విడతలో పేదలకు ఇవ్వాలని 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ అన్నారు. శుక్రవారం నాడు వార్డులో జరిగిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ చదివిన జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. తాము దరఖాస్తు చేసుకున్నప్పటికీ పేర్లు లేకపోవడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. జాబితాను వార్డు ప్రజలకు అందుబాటులో వుంచాలని కౌన్సిలర్ సూచిం చారు. వార్డులో నెలకొన్న మంచినీటి సమస్య పై బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అంగిరేకుల నాగార్జున కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఇఇ దృష్టి కి తీసుకుని వెళ్లారు. నూతనంగా పైపులు వేసి మంచినీటి సమస్య పరిష్కారం చేస్తామని ఇఇ కిరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు. దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ, ఇఇ కిరణ్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి, వార్డు అధికారి రోజా పాల్గొన్నారు.

## మార్కాపురంలో రాష్ట్ర సామాజిక తనిఖీ బృందం పర్యటన



### జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన బృందం

**మార్కాపురం , జనవరి 24,నీలగిరి వార్త :**
డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరియు పి ఎం పోషణ ..సమగ్ర శిక్షణ ద్వారా అందుతున్న వివిధ రకాల వనరుల వినియోగం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, వివిధ స్థాయిలలో పొందిన పతకాలు., క్రీడా సంభందిత అంశాలపై సామాజిక తనిఖీ బృందం వారు 23.01.2025 నుంచి 24.01.2025 తేదీ లలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ దీనిలో భాగంగా 28 రకాల రిజిస్టర్లు, డాక్యుమెంట్స్. తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంను 2025 జనవరి 23 న రుచి చూడటం, పరిసరాల పరిశీలన, మరుగుదొడ్ల పరిశీలన, నీటి సరఫరా .. త్రాగునీటి సరఫరా..తరగతుల నిర్వహణ మొదలగు వాటిని పరిశీలించడం..విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరించడం జరిగింది. తదుపరి 2025 జనవరి 24 న సామాజిక తనిఖీ బృందం వారిచే గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభకు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ షేక్. ముంజాత్ ఎం.ఇ.ఓ-2..కె.. శర్వాణి మరియు స్టేట్ రిసోర్స్ పర్సన్టి. వెంకటేశ్వరరావు(ఎస్ ఆర్ పి ). పేరెంట్స్ కమిటీ సభ్యులు.. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. యం.వెంకటేశ్వరరావు,జి. సత్యనారాయణ(డి ఆర్ పి స్ ) తమ తనిఖీ నివేదికను చదివి వినిపించడం జరిగిందని తెలిపారు.గ్రామ సభలో విద్యార్థుల తల్లిదండ్రులు, తనిఖీ కమిటీ నేతృత్వంలో పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్నంభోజనం, మరుగుదొడ్లు మరియు విద్యార్థుల భోధన అభ్యసన తదితర అంశాల గురించి చర్చించి వారినుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలో అన్ని రికార్డుల నిర్వహణ..నిధుల వినియోగం..సమగ్ర శిక్ష కార్యక్రమాల అమలు.. అభివృద్ధి కార్యక్రమాలు..డొక్కా మధ్యాహ్నం భోజన నిర్వహణ.. అకడమిక్.. నాన్ అకడమిక్ తదితర అంశాలపై తనిఖీ బృందం సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పేరెంట్ కమిటీ సభ్యులు.. సిబ్బందిని అభినందించారు.. విద్యార్థుల భవితవ్యానికి పాఠశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు...

## బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం ....



### బాలికలపై సమాజంలో ఉన్న వివక్షను దూరం చేయటం కోసమే ... జాతీయ బాలికా దినోత్సవం తహసీల్దార్ చిరంజీవి

**మార్కాపురం, జనవరి 24, నీలగిరి వార్త :**
పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణం లో శుక్రవారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మార్కాపురం ఐసిడిఎస్ అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ కార్యాలయాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దార్ చిరంజీవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత పై అవగాహన కల్పిస్తూ, బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలని, వివక్ష దూరం చేయటం కోసం ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.అనంతరం అంగన్వాడీ సూపర్ వైజర్స్ భారత ప్రభుత్వం 2008 నుంచి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించడం ప్రారంభించిందని, 1966 వ సంవత్సరం లో జనవరి 24న ఇందిరాగాంధీ భారత ప్రధానమంత్రిగా ప్రమాణ స్వికారం చేసిన రోజును బాలికా దినోత్సవంగా ప్రకటించారన్నారు. .2025 వచ్చిన ఇప్పటికి కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లలపై వివక్ష ఉంది. చదువు, ఉద్యోగం, పెళ్లి విషయంలో వారిని వెనక్కి లాగేస్తున్నారు. బాల్యవివాహాలు అరికట్టి ఉన్నత విద్యావంతులుగా ఉండేలా అవసరమైన మద్దతు కల్పించడం పై దృష్టి పెట్టడమే ఈ జాతీయ బాలికా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ సూపర్ వైజర్స్ రవికుమారి, బుజ్జి, రమాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎంపవరింగ్ గర్ల్స్, ఎంపవరింగ్ ఇండియా అంటూ కొత్త థిమ్ ను తీసుకొచ్చారన్నారు. అలాగే ఈ సంవత్సరం మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బేటీ బచావో బేటీ పడావో పథకం 10 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు రేణుక, వెంకటరత్నం, మార్కాపురం పట్టణ, గ్రామీణ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చదువు అనేది మూడో నేత్రం ఎంపీడీఓ నాసర్ రెడ్డి



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 24.**
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చదువు అనేది మూడో నేత్రమని ఎంపీడీఓ. నాసర్ రెడ్డి అన్నారు. మండల మహిళ సమైక్య కార్యాలయంలో జరిగిన సమావేశానికి పెద్ద దోర్నాల మండల ఏపిఎం. దర్శనం పోలయ్య అధ్యక్షతన కార్యక్రమం శుక్రవారం జరిగింది. పోలయ్య మాట్లాడుతూ మహిళలు చదువుకుంటే కుటుంబంలో అందరూ చదువుకున్నట్టే అని అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ చదువుకోవాలని అన్నారు. పురుషులతో పాటు చదువులో మహిళలు ముందంజలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఏరియా కోనేటర్ డి.దానం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యత వైపు మళ్లీ తమ కుటుంబాలను అభివృద్ధి చెందేలా చూసుకోవాలన్నారు. వయోజన విద్యా సూపర్వైజర్ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలకు ఉల్లాస్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. యడవల్లి పంచాయతీ, రామచంద్ర కోట పంచాయతీలకు సంబంధించి విద్య స్వచ్ఛంద కార్యకర్తలకు పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల వాలంటీర్లు, అకౌంటెంట్ మండల సమైక్య ఓబీ మెంబర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ మున్సిపల్ కౌన్సిలర్‌గా స్వాతి

### తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ ఎ.అమరేందర్ రెడ్డి

**చెన్నూరి అన్వేషి బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త**



తుర్కయాంజాల్ మున్సిపాల్టీ పరిధి లో ఉత్తమ మున్సిపల్ కౌన్సిలర్ గా వేముల స్వాతీ అమరేందర్ రెడ్డి ఎంపిక ఐనట్లు తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ ఎ.అమరేందర్ రెడ్డి ఒక పత్రికా ప్రకటన లో తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉత్తమ సేవలందించిన ఉత్తమ కౌన్సిలరుగా గుర్తించి ఉత్తమ కౌన్సిలరు అవార్డ్ ప్రదానం చేసినట్లు అమరేందర్ రెడ్డి తెలియజేశారు.

## ఓటు హక్కు - మనందరి బాధ్యత

### దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఓటు హక్కుపై అవగాహన



**దేవరకొండ నీలగిరి వార్త**
ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఓటరు దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రాముఖ్యతను గురించి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే బాధ్యత ప్రతి భారతీయ పౌరునిపై ఉందని ఓటు హక్కు గొప్పదనం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ విద్యార్థులు పాల్గొన్నారు. మరియు ఉపాధ్యాయులు

## కృష్ణవేణిలో టాలెంట్ స్కూల్లో ఖేల్ - మేల్ 2025

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి మాతృనాయక్



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ కృష్ణవేణి పాఠశాలలో విద్యా సంవత్సరంలో భాగంగా ఖేల్ మేల్ (క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మండల విద్యాశాఖా అధికారి మాతృనాయక్ విచ్చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృనాయక్ మాట్లాడుతూ ఆటల వల్ల శారీరకంగా శ్రమ కలిగి మానసిక దృఢత్వం ఏర్పడుతూ నాయకత్వ పటిమ అలవడుతుందని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు .ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి గారు ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు .

# ఘనంగా గోల్కొండ వీది 27వ వార్డ్‌లో గ్రామసభ కార్యక్రమం

**కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గిద్దెకింది ప్రవీణ్ కుమార్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 24:
మెదక్ పట్టణంలోని స్థానిక 27 వ వార్డు గోల్కొండ వీధిలో శుక్రవారం రోజు నిర్వహించి నటువంటి గ్రామసభ కార్యక్రమం చాలా అద్భుతమైన రీతిలో ప్రజల నుండి విశేష ఆదరణ దక్కిందని మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గిద్దెకింది ప్రవీణ్ అన్నారు.అలాగే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలకు ప్రజలు సైతం ఆకర్షితులై దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈనెల 26 తేదీన జెండా వందనం కార్యక్రమం సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు అమలు చేస్తామన్నటువంటి పథకాలకు ప్రజలనుండి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం,రైతు భరోసా,రేషన్ కార్డుల పథకాలు అర్హులైన టువంటి దరఖాస్తుదారుల నుండి మున్సిపల్ సిబ్బందికి గ్రామసభ కార్యక్రమంలో వారికి అర్హులైనటువంటి అప్లికేషన్స్ అందజేయడం జరిగిందన్నా రు.ఇది ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని తెలియ జేయడానికి ఈ నెల 26 వ తేదీన అమలు చేయబో యేటటువంటి పథకాలు నిదర్శనం అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసినటు వంటి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు ఇవ్వడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు.ఇలా ఎన్నో ప్రజా పథకాలు అమలు చేసినటు వంటి మన ప్రియతమ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.ఇంతకు ముందు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఏవీ కూడా ప్రజా ప్రయోజనాల కోసం అమలు చేసినటువంటి పథకాలు ఏవి కూడా లేవు కానీ మా ప్రజా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి గ్రామ పెద్దల సమక్షంలోనే అర్హులైన నిరుపేదలను ఫైనల్ చేయడం సంతోషకరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామసభ పర్యవేక్షకులుగా వచ్చినటువంటి మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు గౌడ్,వార్డ్ కౌన్సిలర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, ఐతారం ప్రభాకర్,చదల జానకిరామ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవి సింగ్, నాయక్,గాడి రమేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఎమ్మార్వో సింధు రేణుక,ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 24:
మెదక్ జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం రైతు వేదికలో డాటా ఎంట్రీ కొనసాగుతోన్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్లైన్ డేటా నమోదు తీరును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని,అర్హులకు ఈ సంక్షేమ పథకాలను అందించేందుకు గాను సదరు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం ఎంతో కీలకమని,ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను ఆన్లైన్‌లో సంక్షిప్తం చేయాలని సూచించారు.ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం స్థానిక డైట్ కాలేజీలో తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాల ఏర్పాటును పరిశీలించారు.ఈ పరిశీలనలో ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, తహసీల్దార్ సింధు రేణుక, సంబంధిత అధికారులు, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు

**. క్రీడలతోనే మంచి ఆరోగ్యం శరీర దృఢత్వం**

**. ఇంద్రనగర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్**



ఆధ్వర్యంలో క్రీడ పోటీ నిర్వహించగా జరుగుతున్నటువంటి క్రీడ పోటీలకు ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రికెట్, వాలీబాల్, కోకో కబడ్డీ పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని క్రీడలతోనే మంచి ఆరోగ్యం శరీర దృఢత్వం కలిగి ఉంటామని క్రీడా పోటీలతోపాటు ప్రతిరోజు ఉదయం యోగా 5టు10 కె రన్ లాంటివి చేయాలని కోరారు అనంతరం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నటువంటి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్ ను అభినందించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నటువంటి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి గణతంత్రం దినోత్సవం రోజున బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చినటువంటి అంబాల రాజ్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డీలర్ కదారి రాజారాం కదారి ప్రసాద్ మాజీ వార్డ్ సభ్యులు కదారి సందీప్ పార్టీ సీనియర్ నాయకులు కదారి దాస్ గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# 5వ రోజున విద్యుత్తు ఆర్టిజన్స్ దీక్షలు ముగింపు

**జిల్లా ఎస్ ఈఈ మీకు అండగా నేనున్నానని దీక్ష వివరింప చేశారు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 24:
మెదక్ జిల్లా కేంద్రంలోని విద్యుత్తు డివిజనల్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను ప్రభుత్వంలోకి కన్వర్షన్ చెయ్యాలి లేకపోతే మళ్ళీ ఉద్యమ కార్యాచరణ తప్పదని మెదక్ జిల్లా ఆర్టిజన్స్ అధ్యక్షుడు బి.ఎన్.స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను ప్రభు త్వం లోకి తీసుకుంటే ఆర్థిక భారం పడదని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి ముఖ్య మంత్రి చొరవ తీసుకోవాలని ఆర్టిజన్స్ ను ప్రభుత్వం ఆర్టిజన్స్‌ను నిర్లక్ష్యంగా చూస్తే మీ భ్రమని ఇప్పటికి ప్రభుత్వం అప్పుల ఊబిలో వుందని మాకు కూడా తెలుసు ఆయన ఇప్పుడు వున్నా వేతనాలతో ఆర్టిజన్స్ ను ప్రభుత్వం రెగ్యులరైజ్ చెయ్యాలని మరోసారి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.మెదక్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్ సి కార్యాలయం ముందు గత 5 రోజుల నుండి ఆర్టిజన్స్ నిరాహార దీక్షలు నేటి తో ముగిశాయి.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆర్టిజన్స్ ఒక్కే సంస్థ ను ఒక్కేరూల్ చెయ్యాలి. అదేవిధంగా స్టాడింగ్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి పంపుతామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్ ఈఈ, డీఈఈ దీక్ష శిబిరానికి వచ్చి దీక్ష లను విరమించాలని విద్యుత్ ఆర్టిజన్స్ సిబ్బందికి తెలిపారు.ఎస్ ఈఈ మీడియాతో మాట్లాడుతూ ఆర్టిజన్స్ సిబ్బంది కోరుతున్న డిమాండ్లను అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అమలు పరుస్తామని చెప్పారు. ఆర్టిజన్స్ సిబ్బందికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఆర్టిజన్స్ త్వరలోనే విధుల్లోకి రావాలని స్పష్టం చేశారు.జిల్లా అధ్యక్షులు నేటితో దీక్షలు ముగిసాయని తెలియజేశారు. ఈ దీక్షలో మహీందర్ రెడ్డి, చంద్ర బన్నప్ప,సురేష్, నాగ రాజు, మురళి,రాజు రెడ్డి, రాజ్ కుమార్, మహేష్, అశోక్, రాజు, శ్రీనివాస్, రమేష్,కిషోర్, రాకేష్, రామ కృష్ణ, సోమ శేఖర్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధికి రాష్ట్రంలో నెంబర్ వన్ టాప్‌గా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 24:
మెదక్ పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు,శంఖు స్థాపన కార్యక్రమాలను మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. మొదటగా 5వ వార్డు లోని దుబ్బతోటలో జంతు జన్మ కేంద్రాన్ని 84 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా 21వ వార్డు పోస్టాఫీసు వెనుకాల స్ట్రీట్ వెండార్ మార్కెట్ ను 42 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం 14వ వార్డులోని తొల్లబస్తీలో మైనార్టీ కమ్యూనిటీ హాల్‌ను 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన దానిని ప్రారంభించారు.అంతే కాకుండా మరో 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.14వ వార్డులోని తొల్లబస్తిలో సబ్ సెంటర్‌కు 20 లక్షల రూపాయల వ్యయంతో శంఖు స్థాపన చేశారు.కాగా 23వ వార్డులోని శివాలయం దేవాలయం ప్రక్కన సిసి డ్రైన్ మరియు బిసి కమ్యూనిటీ హాల్‌కు 15 లక్షల వ్యయంతో పనులకు శంఖుస్థాపన చేశారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో మరింతగా మెదక్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్,కౌన్సిలర్లు దాయర లింగం,దొంతి లక్ష్మి ముత్యంగౌడ్,ఆవారి శేఖర్,లక్ష్మినారాయణ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్,వసంత్ రాజ్, ప్రవీణ్ గౌడ్, మహ్మద్ సమీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ముజాంబిల్,మందుగుల గంగాధర్,ఉమర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మొల్సాబ్, మాజీ కౌన్సిలర్ దాయర మేకల రవి, అమర్ ,శివ రామక్రిష్ణ, సూఫి, పురం వెంకట నారాయణ, భూపతి, తాహేర్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం టియుడబ్ల్యుజెయు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# ఏడవ గ్యారెంటీగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

**. ప్రతిపక్ష నాయకులు చేసేటటువంటి ఆరోపణలు అపోహలు నమ్మొద్దు**

**. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 24
మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతు మండలంలో ఉన్నటువంటి 20 గ్రామాలలో ప్రజా పరిపాలన సభలు విజయవంతం అయ్యాయని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏడవ గ్యారెంటీగా ఇవ్వబోతున్నటువంటి ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేనటువంటి నిరుపేదలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది నూతన రేషన్ కార్డ్స్ 3607, ఇందిరమ్మ ఇండ్లు 4943 మంది అర్హత కలిగి ఉండగా రైతు భరోసా కింద సాగు చేస్తున్నటువంటి ప్రతి భూమికి 12000 జనవరి 26న రైతు ఖాతాలో జమ కాబోతున్నాయని లిస్టులో వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని జీర్ణించుకోలేక గ్రామాలలో పనికట్టుకొని అమాయక ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అలాంటి అపోహాలను ప్రజలు నమ్మవద్దని జనవరి 26 తర్వాత ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను చూసి ప్రజలే సమాధానం చెప్తారని గత ప్రభుత్వంలో చేసినట్టుగా ప్రజా ప్రభుత్వంలో అధికారపార్టీ యొక్క నాయకుల ప్రమేయం ఉండదని అధికారులే స్వయంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు మాజీ అధ్యక్షులు సుఖినే సంతాజీ మాజీ సింగల్ విండో చేర్మెన్ గోలి రాజేశ్వర్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్,మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), గోడిశాల యాదగిరి, పాక రమేష్, రాజయ్య గౌడ్,రమేష్ బాబు శనిగరం వెంకటేష్, స్వరూప,అంబాల స్వామి, మహిళా అధ్యక్షురాలు సుష్మ రెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాహు, జగన్ కదారి సురేందర్, యాదగిరి, రాజు, సారయ్య,వినయ్,పున్నంచెందర్ వెంకట్, ప్రదీప్, అనిల్ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి,జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 24:
మెదక్ జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్క రించుకొని రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐఏఎస్,జిల్లా ఎస్పి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ ముఖ్య అతిథిలుగా హాజరయి ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐఏఎస్,జిల్లా ఎస్పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ సమీకృత కలెక్టర్ కార్యాలయం నుండి వెల్కమ్ బోర్డు మీదుగా తిరిగి చివరకు సమీకృత కలెక్టర్ భవనం వద్ద ముగింపు అయినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ మెదక్ జల్లాలోనే సుమారుగా ఒక సంవత్సరంలో 320 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తు న్నారని అన్నారు.అంటే సుమారుగా రోజుకు ఒక్కరు చొప్పున రోడ్డు ప్రమాదంలో మరణిస్తూన్నారు అని అన్నారు.అధే విదంగా దేశం మొత్తంలో ఒక సంవత్సరంలో 1 లక్ష 50 వేల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తునారని అన్నారు.రోడ్డు ప్రమాదలకు గురి ఆయి మరణించిన వారిలో 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వారే ఎక్కువ ఉన్నారు.ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారణ లో బాగస్వామ్యం కావాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని,హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని, ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తు న్నాడని,ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని,తమ మీద ఆధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా ఆధనపు కలెక్టర్ శ్రీ నగేష్, జిల్లా రవాణా శాఖాధికారి ఆర్.వెంకట స్వామి,మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, సాయుదళ డిఎస్పి రంగ నాయక్,ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్ఐ లు ఆర్ఎస్ఐ లతో పాటు రోడ్డు రవాణా శాఖ సిబ్బంది,పోలీసు శాఖ సిబ్బంది,అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహ్వాన పత్రిక అందజేత



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 24):
హయత్ నగర్ మండల కార్యాలయ ఆవరణలో గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా వచ్చే నెల ఫిబ్రవరి 16 నాడు జరగనున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని ముఖ్య అతిథిగా పాల్గొన్నవలసిందిగా హయత్ నగర్ డివిజన్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సమక్షంలో దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఈటల రాజేందర్ ని వారి కార్యాలయం లో కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పారంద స్వామి , అధ్యక్షులు ఎర్ర రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీధర్, క్రిష్ణ, పిట్టల జంగం , నాగభూషణం , పారంద క్రిష్, మధు , మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 24):
హయత్ నగర్ డివిజన్‌లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ 17వ వార్షికోత్సవం వచ్చే నెల ఫిబ్రవరి 16 నాడు నిర్వహించే మహోత్సవంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు ఈటల రాజేందర్ కార్యాలయంలో వారిని కలసి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం , శోభన్ కుమార్ , ఫణి కుమార్ , కుమార్ , సత్యనారాయణ ,రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి తీరుతుంది

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**

**కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం నవాబుపేట్ మండల్ ఎత్రాజుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ప్రజాపాలన గ్రామ సభలలో మండల అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, మండల్ ప్రజా ప్రతినితులు నవాబ్ పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్, మాజీ సర్పంచ్ నవనీత జైపాల్ రెడ్డి, గ్రామస్తులందరి సమక్షంలో గ్రామంలోని లబ్దిదారుల నుండి దరఖాస్తులు తీసుకోని అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఇట్టి ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నూ విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదములు అని శివ ప్రసాద్ తెలిపారు.

# స్ట్రీట్ లైట్స్ వేయడంపై హర్షం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



కొన్నాళ్లుగా గచ్చిబౌలి డివిజన్ హుడా లేఔట్ కాలనీ రాక్ గార్డెన్ 100 ఫీట్ల రహదారిలో సరైన స్ట్రీట్ లైట్స్ లేని కారణంగా ప్రజలకు ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోవడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. హుడా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో రాక్ గార్డెన్ 100 ఫీట్ల రోడ్ లో జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డీఈ కవిత, ఏఈ లిఖిత, సిబ్బందితో శుక్రవారం కొత్తగా స్ట్రీట్ లైట్స్ వేయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి నల్లగండ్ల హుడా కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

# పేదల పెన్నిధి హనుమంతు చంద్రన్న

**నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**చంద్రన్న 20వ వర్ధంతి**

**నేటికీ చంద్రన్నని మరవని ప్రజానీకం**

**ప్రజాభిమానాన్ని చురగొన్న చంద్రన్న**

**నివాళులర్పించిన ఎమ్మెల్యే**



దేవరకొండ నీలగిరి వార్త

పేదల పెన్నిధిగా ప్రజానాయకుడిగా నియోజకవర్గానికి డ్రైవర్ చంద్రన్నగా సుపరిచితులైన కీర్తిశేషులు హనుమంతు చంద్రన్న మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. హనుమంతు చంద్రన్న 20వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన నివాసనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హనుమంతు చంద్రన్న కుమారుడు హనుమంతు వెంకటేష్ గౌడ్ తో కలిసి కీర్తిశేషులు చంద్రన్న తనతో ఉన్న స్నేహాన్ని పంచుకున్నారు. హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రాంతంలో చంద్రన్న గొప్ప నాయకుడని తన నివాసం బడుగు బలహీన వర్గాలకు దేవాలయంగా నమ్మిన ప్రజలు ఆయన కోరిన సహాయాన్ని అందించే నాయకుడిగా పేరుగాంచారని తెలిపారు. నేటికీ ఆయనను మరవని ఆయన అభిమానులు ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తుందని తెలిపారు ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసిన చంద్రన్న చిరస్మనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, హనుమంతు శ్రీనివాస్ గౌడ్, హనుమంతు రాఘవేందర్ గౌడ్, హనుమంతు సాయి చంద్ర గౌడ్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే వార్డు సభలు

**45వ వార్డు సభలో మున్సిపల్ ఈఈ కిరణ్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే ప్రభుత్వం వార్డు సభలను ఏర్పాటు చేసిందని మున్సిపల్ ఈ ఈ కిరణ్ అన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో 45వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ చేసేందుకే ఈ వార్డు సభలను నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం అధికారులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదివి వినిపిస్తున్నారని అందులో పేర్లు రానివారు మరల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకుంటే అధికారులు సర్వే నిర్వహించి నిష్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనరులకు పథకాలు అందిస్తే తాను ఊరుకోనని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి వెంకట రెడ్డి, గార్లపాటి సాత్విక్ రెడ్డి, కొండపల్లి లక్ష్మారెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సాయి నేత, పెద్దిరెడ్డి కిషన్, వార్డు అధికారి ఉపేంద్ర చారి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక నాయకుడు స్వర్గీయ హన్మంతు చంద్రన్న

**చంద్రన్న పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హన్మంతు వెంకటేష్ గౌడ్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హన్మంతు చంద్రన్న 20 వర్ధంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రన్న పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హన్మంతు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మిక కర్షక నాయకుడు స్వర్గీయ హనుమంతు చంద్రన్న ని స్మరించుకున్నారు. వారిని కార్మికులు పేద ప్రజలు డ్రైవర్ చంద్రన్న అని కూడా పిలిచేవారని తెలిపారు. పేదలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి వారి కష్టాలను అర్థం చేసుకొని ఆర్థికంగా సహాయం చేసే మహెూన్నత వ్యక్తి స్వర్గీయ చంద్రన్న అని అన్నారు. లారీ ఓనర్స్ కు ఏమైనా ఇబ్బంది అయినప్పుడు వెంటనే స్పందించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేవారు అని తెలిపారు. దేవరకొండ లో సర్పంచ్ గా ఉన్నప్పుడు పేద ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకొని పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. అదేవిధంగా స్వర్గీయ హన్మంతు చంద్రన్న 20 వ వర్ధంతి సందర్భంగా కోదండ రామాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,రమేష్ నాయక్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, నేనావత్ వస్య నాయక్, అంకూరు దేవయ్య గెలువయ్య, పొట్ట బుచ్చయ్య,లోకసాని తిరుపతయ్య, ఎన్ ఎన్ చారి, కౌన్సిలర్లు శ్రీధర్ గౌడ్, తౌఫిక్ , పొన్నెబోయిన సైదులు, చిత్ర ప్రదీప్, జయ ప్రకాష్, చంద్రన్న కుటుంబ సభ్యులు ,ప్రజా ప్రతినిధులు, నాయకులు, చంద్రన్న పౌండేషన్ సభ్యులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్మణ్ గురూజీకి మర్యాదపూర్వం కలిసి అభినందనలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక భేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



తెల్లాపూర్ స్ఫూర్తి యోగా గత 15 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలో చేసుకుంటూ ఇప్పుడు ప్రస్తుతం తెల్లాపూర్ నల్లగండ్ల నర్సరీ ప్రాంతంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిరంతరాయంగా ఉచితంగా యోగా నేర్పబడుతుంది. యోగా లక్ష్మణ్ గురూజీ ఈ సందర్భంగా వీరి రాక్ చంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు లక్ష్మణ్ గురూజీ ప్రతి ఒక్కరూ మన ఆరోగ్యం మనం కాపాడుకో ఆరోగ్యమే మహాభాగ్యం చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఈ ఉచిత యోగా కార్యక్రమాలు చదివిదులు చేసుకొని తమ ఆరోగ్యం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు క్రమం తప్పకుండా ప్రతిరోజు దాదాపు 50 మందికి పైగా యువకులు వృద్ధులకు వివిధ పార్టీల రాజకీయ నాయకులకు సైతం యోగా చేయిస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుతున్నాడు లక్ష్మణ్ గురూజీ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చుట్టూ ప్రకృతి వనాలు చెట్ల మధ్యల ఈ యోగా అభ్యాసం చేపిస్తున్నారు . ప్రతిరోజు జరిగే ఈ యోగా ప్రాణాయామాలు సూర్య నమస్కారాల కార్యక్రమాలకు స్థానిక పరిసర ప్రాంతాల నుంచి అనేకమంది ఇక్కడికి వస్తున్నారు . దీర్ఘకాలిక రోగాల నుండి బయట పడాలన్న పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలనుకున్న మానసిక ప్రశాంతత కొరకు ప్రతిరోజు ఉచితంగా నేర్పించబడే ఈ యోగా సెంటర్ కి రావాలని యోగా గురువు కోరుతున్నారు. యోగా వలన శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారత దేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచీ దీన్ని అభ్యసిస్తూ వస్తున్నారు. అందుకనే ఇది ప్రపంచ దేశాల్లోనూ బాగా ప్రాచుర్యం పొందుతోంది. మరి ఇలాంటి యోగాను రోజు వారీ వ్యాయామంలో భాగం చేసుకోవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. భౌతిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు రకరకాల యోగాసనాలు మరియు శ్వాస కోస సంబంధమైన ఆరోగ్యం కోసం రకరకాల ప్రాణాయామాలు ఉన్నాయని అన్నారు. ధ్యానం, శ్వాస మీద ధ్యాస లాంటి వాటి వల్ల మానసిక ప్రశాంతతా చేకూరుతుంది. అందువల్ల మనం నిర్మలంగా ఉండగలుగుతాం. యోగాలో ధ్యానమూ ఒక భాగం. ఇది విశ్వ శక్తితో మన ప్రాణ శక్తిని అనుసంధానం చేస్తుంది. అందువల్ల మన జీవన శైలిలో ఎన్నో మార్పులు వస్తాయి. ఎక్కువ ప్రాణ శక్తి మనకు లభించడం వల్ల కొన్ని వ్యాధులు వాటంతట అవే తగ్గిపోతాయి. యోగాభ్యాసాన్ని తీవ్రతరం చేసే కొద్దీ అది మనల్ని ఆధ్యాత్మికంగా ఉన్నతుల్ని చేస్తుంది అని అన్నారు సి ప్రభాకర్ రెడ్డి గోపాల్ రెడ్డి కంజల శ్రీశైలం కంజర మల్లయ్య మన్నె మల్లయ్య పెరుగు ఐలేష్ యాదవ్ కుమార్ గౌడ్ శ్యామ్ రావు శ్రీనివాస్ గౌడ్ పాటిమీద కుమార్ కళ్లెం మోహన్ రెడ్డి గొంగడి శ్రీనివాసరెడ్డి మునగాల సత్యం %జూ% వద్ల బ్రహ్మం గట్టుపల్లి విష్ణు కొండయ్య శీను చిలుకూరు ప్రభాకర్ యాదవ్ శంకర్ నరసింహ టోనీ బాయ్

# 80 కోట్ల రూపాయల నిధులతో భూమి పూజ, శంకుస్థాపన

**తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



టి యు ఎఫ్ ఐ డి సి పథకం ద్వారా మంజూరైన 66 కోట్ల 22 లక్షల పనులు వివరాలు..

4 కోట్ల రూపాయలతో శివారెడ్డి పేటలోని శివసాగర్ అభివృద్ధి మరియు ఎన్నంపల్లి జంక్షన్, యన్ టి ఆర్ జంక్షన్, బిజేఆర్ జంక్షన్ . రైల్వే స్టేషన్ ప్రాంతంలోని అంబేడర్క్ జంక్షన్ల అభివృద్ధి.

. 6 కోట్ల 50 లక్షలతో గంగారాం ఈద్గా నుండి బూర్గంపల్లి హనుమాన్ టెంపుల్ వరకు, వెంకటాపూర్ కాలనీలో మహావీర్ కమాన్ నుండి మహావీర్ హాస్పిటల్ వరకు బిటీ రోడ్డు నిర్మాణం మరియు అస్సామ్ బేకరి నుండి మైదం శ్రీనివాస్ ఇంటి వరకు అయ్యప్ప కమాన్ నుండి డైట్ కాలేజి వరకు సిసి రోడ్ల నిర్మాణం.

. 2 కోట్ల 50 లక్షలతో గాంధీ పార్కు సమీపంలోని ఐ డి ఎస్ ఎం టి భవనం బ్యాలన్స్ పనులు పూర్తి చేయడం , ధన్నారం స్మశానవాటిక అభివృద్ధి.

42 లక్షలతో పదవ వార్డులోని అనంతగిరిపల్లి లో మదరసా మదు కాలనీ, కొత్తగడి, కొంపల్లి లలో సిసి రోడ్లు సైడ్ డ్రైన్ పైప్ వర్క్స్ నిర్మాణం.

. 75 లక్షలతో పాత కూరగాయల మార్కెట్ లో పాత షెడ్లు రిపేర్లు, కొత్త షెడ్లు ఫ్లోరింగ్ నిర్మాణం.

70 లక్షలతో మహావీర్ హాస్పిటల్ రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణం.

ఈ విదంగా ఒక్క టి యు ఎఫ్ ఐ డి సి ద్వారానే వికారాబాద్ మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులకు 66 కోట్ల 22 లక్షల 21 వేల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి.

వీటితో పాటుగా అమృత్- 2 పథకం కింద మంజూరైన 12 కోట్ల రూపాయల నిధులతో వికారాబాద్ పట్టణంలో మంచి నీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరచడం, పాత లైన్ల రిపేర్ తో పాటుగా పట్టణ జనాభాకు నీళ్లకు ఇబ్బందులు లేకుండా నూతన పైప్ లైన్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి 1 కోటి 43 లక్షలతో నూతనంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరుగుతుంది.

# దేవరకొండ 20వ వార్డులో ప్రజాపాలన

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**

**ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తులు అభ్యంతరాలు**

**సంబంధిత అధికారులు తెలుపాలి**

**20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్**



దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది దేవరకొండ పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ అన్నారు. దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు పట్టణంలోని 20వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ హాజరయ్యారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వార్డులో ప్రజలకు సంక్షేమ పథకాల అర్హత జాబితా తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తులు అభ్యంతరాలు ఉన్న సంబంధిత అధికారులకు తెలపాలని వారు కోరారు. అనంతరం 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర శ్రీశైలం మల్లీశ్వరి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల లో ఇచ్చిన లను ఆరు గ్యారెంటీల లో ఇప్పటికే ఫ్రీ బస్సు , 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ కరెంటు, రుణమాఫీ వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఈనెల 26వ తేదీ నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు ప్రారంభించడం జరిగింది ఇందులో రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు పథకాలను అమలు చేయడం జరుగుతుంది అందులో భాగంగా ప్రతి వార్డ్ లో సభలను ఏర్పాటు చేయడం జరిగింది ఇందులోని గతంలో వార్డ్ సభలో నమోదు చేసుకోలేని వారికి మరొక అవకాశం కల్పించడం జరుగుతుంది అని ఆమె అన్నారు. ఏదైనా చిన్న చిన్న పొరపాటు జరిగి రేషన్ కార్డు రానివారు మరొకసారి ఈ ప్రజా పాలనలో గ్రామసభ నందు నమోదు చేసుకుంటే వారికి కూడా త్వరగా రేషన్ కార్డు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గతంలో గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ లో డిప్పు ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఫిబ్రవరి నెలలో వారికి కూడా ప్రభుత్వం ఇండ్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఎవరు అధైర్యపడవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలలో అవకాశం కలిపించి ఇందిరమ్మ ఇల్లు లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలి అని కోరారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాల కొరకు నమోదు చేసుకోలేని వారు ఈ అవకాశం కల్పించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సభ్యులను తీసుకొని నమోదు చేసుకోగలరు వారికి కూడా త్వరలో ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం సహాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ పోగొట్టుకున్న పర్సు అందజేత



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ బాలు, డ్రైవర్ సాలయ్య బస్సులో శుక్రవారం దొరికిన పర్సును డిపో అధికారులకు అందజేసి తమ నిజాయితీని చాటుకున్నారు. హైదరాబాద్ నుంచి పెద్దగట్టు బస్సులో హైదరాబాద్ చర్లపల్లి జైలు కానిస్టేబుల్ బాబునాయక్ బస్సులో పర్సు పోగొట్టుకున్నారు. కండక్టర్, డ్రైవర్లకు దొరకడంతో జాగ్రత్తగా కొండమల్లేపల్లి బస్ స్టేషన్ లో అధికారులకు అందజేశారు. స్టేషన్ మేనేజర్ దీప్లాల్, కంట్రోలర్ శ్రీధర్ లు విచారణ జరిపి బాధితునికి అప్పగించారు. పర్సులో విలువైన కార్డులు, నగదు ఉన్నట్లు బాధితుడు తెలిపారు. ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు నిజాయితీగా విధులు నిర్వహించిన ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో "డ్రైవర్స్ డే" ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు డ్రైవర్లకు గులాబీ పూలు అందజేస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం,పాటల పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవర్లు ఎం. కృష్ణారెడ్డి, వై.వి.రెడ్డి లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. డ్రైవర్ల ఆరోగ్య భద్రత విషయంలో ఆర్టీసీ సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రమాద రహితంగా ఆర్టీసీ డ్రైవర్లు చేస్తున్న కృషి వెలకట్టలేమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చే విధంగా పనిచేయాలని, ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని డీఎం పలు సూచనలు చేశారు. స్థానిక సీఐ నరసింహులు హాజరై మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్లే కాకుండా.. వాహనాలు నడిపే ప్రైవేటు డ్రైవర్లు సైతం రోడ్డు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని పలు సూచనలు చేశారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా దేవరకొండ డిపో నుంచి కోర్టు వరకు విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై వెళ్తున్న వాహన డ్రైవర్లకు విద్యార్థులు గులాబీ పూలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ నిర్వాహకులు విజయనిర్మల, తిరుపతి, విద్యార్థులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది

**48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్రములో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. 48 వ వార్డులో కోటమైసమ్మ ఆలయం వద్ద జరిగిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ లను అమలు చేసిందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిందని అన్నారు. వార్డులో దరఖాస్తు చేసుకున్న వారికి నూతనంగా రేషన్ కార్డులు ఇస్తామని, స్థలం వున్న వారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్ల వాసు, షేక్ మీర, కోల నిరంజన్, రాపర్తి నాగరాజు, సలీం, భరత్, సైదులు, లక్ష్మినారాయణ, వీరేందర్, మధు, నగేష్, సతీష్, దయాకర్, వార్డు అధికారి జానపాటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు సంక్షేమ పథకాలు అందించాలి

**దేవరకొండ మండల రైతు సంఘం కార్యదర్శి పల్లా రంగారెడ్డి**

దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి గ్రామసభల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర మైండ్లు రేషన్ కార్డులు అందించే ప్రక్రియ లో అర్హులను గుర్తించి అందరికీ అందించే విధంగా చర్యలు చేపట్టాలని దేవరకొండ మండల రైతు సంఘం కార్యదర్శి పల్లా రంగారెడ్డి అన్నారు. మాట్లాడుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో ప్రజలనుండి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ లు,వ్యవసాయ కూలీలకు 12000/-రైతు భరోసా, రేషన్ కార్డులు అందించడం కోసం దరఖాస్తులు తీసుకుందని వాటి ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అర్హులను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హులకు కాకుండా లబ్ధిదారుల ఎంపిక లిస్టులో అనర్హులు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు అన్ని గ్రామాల్లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఇండ్లు లేనివారికి,రేషన్ కార్డు లేనివారికి, భూమి లేనివారికి పేద బడుగు బలహీన వర్గాలకు మెదటి ప్రాధాన్యతగా అందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించి గ్రామ సభలో పారదర్శకంగా ఎంపిక చేయాలనీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సంక్షేమ




పథకాలు వర్తింపజేయాలని ప్రభుత్వం,అధికారులను కోరారు.

## ఉద్యోగులపై దాడిని ఖండిస్తున్నాం

### తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా అటవీ శాఖ ఉద్యోగులపై రాజంపేట మండలంలోని ఆర్గొండ అటవీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నటువంటి అటవీశాఖ ఉద్యోగులపై జరిగిన దాడిని టీఈజేఏసీ పక్షాన ఖండిస్తూ ఇలాంటి దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టపూర్వకంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన ప్రతి చర్యను తీసుకోవాల్సిందిగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసి సమస్యను వివరిస్తూ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

కామారెడ్డి జిల్లా టీజేఏసీ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, సెక్రటరీ జనరల్ దేవేందర్, ఎన్జీవో జిల్లా కార్యదర్శి నాగరాజు, టీజీవోల జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి, రాజేశ్వర్, పవన్ కుమార్, ట్రెసా ప్రతినిధులు అనిల్, విద్యాసాగర్ మరియు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నేడు కలెక్టరేట్లో కార్యక్రమ ఏర్పాటు

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ( 25-1-2025) కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం థీమ్ ఓటును మించి ఏమీ లేదు - నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక నిజాం సాగర్ చౌరస్తా వద్ద ఉదయం 9 గంటలకు మానవహారం ఏర్పాటు చేయనున్నారని రెవిన్యూ డివిజనల్ అధికారి, ఈఆర్ఓ రంగనాథ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కోసం వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా గ్రామ సభలలో దరఖాస్తు చేసి పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు గ్రామ వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు నాలుగు గోడల మధ్య దరఖాస్తులు పరిశీలించకుండా ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగు తుందన్నారు అర్హులను ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగదని తెలిపారు గతంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇందిరమ్మ ప్రభుత్వన్నీ మీరు ఆశీర్వాదలు అందజేశారనీ అన్నారు శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఫాజిల్ నగర్ చందుర్తి ప్రాజెక్టుల నిర్మాణం 2009 మునుపే మన ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం అన్నారు

గత పది సంవత్సరాలుగా పడవు పడ్డా ప్రాజెక్టులను మీ బిడ్డా పూర్తి చేస్తున్నాడనీ తెలిపారు గెలిచిన సంవత్సరం లోనే మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులను ప్రారంభం చేసుకున్నాం ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి సాగు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు ఆనాడు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని అనేక పథకాలను అమలు చేయడం జరిగిందనీ తెలిపారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కొందరు వాటిని చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని గత పది సంవత్సరాల లో కనీసం ఒక పేదవాడికైనా రేషన్ కార్డు ఇచ్చిన పాపన పోలేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో 1 లక్ష 79 వేల కోట్లు పెట్టుబడులను తీసుకువచ్చారని దాని ద్వారా 40,000 పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు పోచంమైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని ప్యాకెట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొలుగొడ్డు శ్రీనివాస్, పుష్ప తలయ, ఉమ్మడి వరంగల్ జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షులు మార్క రవి గౌడ్, వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు ఎరుకొండ వినయ్, శారు,బోల్లోజు శ్రీనివాస్ఎం.డి షారూక్,వాంకుడొత్ తరుణ్,వెంకటేష్, అరవింద్, మణికంఠ,ఎం.డి అబ్బాస్,వినయ్,మహేష్ సంతోష్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా యువసేన సభ్యులు భద్రకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ముందుగా అర్చకులు నాగరాజు శర్మ, అరవింద్ శర్మ రవిచంద్ర గోత్రనామాలతో పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఏకగ్రీవ ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షులుగా మొగిలిపల్లి భూమేశ్ గుప్తా కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ పదవిలో భూమేష్ గుప్త కొనసాగుతారని వారు తెలిపారు. పట్టణ అధ్యక్ష పదవికి పోటాపోటీగా ముగ్గురు వ్యక్తులు పోటీపడి ఎట్టకేలకు ఎన్నికల అధికారులు ఆదేశాల మేరకు ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు మిగతా ఇద్దరు స్వతహాగా విత్ డ్రా అయ్యారు. దీనితో అన్ని సంఘాల నాయకులు కలిసి ఎన్నికను ఏకగ్రీవం చేసినట్లు పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా యొక్క గెలుపు నాకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఆర్యవైశ్యులతో నామినేషన్ వేయడానికి భారీగా ర్యాలీతో బయలుదేరి వెళ్లి నామినేషన్ వేశారు. అనంతరం ఎట్టకేలకు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మీ అన్న వాళ్ళు అందరు ఇంట్లో ఉన్నారు.ఏది ఏమైనా నాపై గురుతర బాధ్యత ఉందని ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుండి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ తరఫున హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కైలాస్ శ్రీనివాసరావు,శెని శెట్టి గౌరీ శంకర్,కొన్నకి కృష్ణమూర్తి, కొక్కొండ రవీందర్,యాద నాగేశ్వరరావు, కొండ బైరయ్య, ముప్పారపు ఆనంద్, రమేష్ గుప్తా,మోటూరి శ్రీకాంత్,గుండెల భాస్కర్ అధికారులతో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు కంచర్ల లింగం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో పాటు ఇతర సంఘాల నాయకులు సుమారు 500 మంది ఈ ఎన్నికల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. త్వరలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకుంటామని అందరి అభిప్రాయాలమేరకే నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలో తేదీలను ప్రకటిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పేరుపేరునా నా గెలుపు నాకు కృషి చేసిన ఆర్యవైశ్య సంఘ సభ్యులకు నా యొక్క కృతజ్ఞతలు అని తెలిపారు.

## అర్హత కలిగిన పేదలకు లబ్ధి చేకూర్చాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

అర్హత కలిగిన పేదలకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 36 వ వార్డులో ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన పేదల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గత ప్రజాపాలన పై నాలుగు పథకాలకు సంబంధించిన వాటికి దరఖాస్తులు సమర్పించిన వారికి వార్డ్ సభలో ఆమోదం పొందడం, ప్రస్తుతం వార్డు సభల్లో సమర్పిస్తున్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్డు సభలో ముసాయిదా జాబితాను చదవడం జరుగుతుందని, వాటిలో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియ పరచాలని అన్నారు. అట్టి జాబితాలో పేరు రానివారు దరఖాస్తులు సమర్పించ వచ్చని, దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని, అట్టి దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో గాని తహసీల్దార్ కార్యాలయంలో గానీ సమర్పించ వచ్చని తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ఇళ్ల స్థలాలు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ లబ్ధి కలిగే వరకు దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమీషనర్ స్పందన, వార్డు కౌన్సిలర్ లతా శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్ , మున్సిపల్ సిబ్బంది, వార్డులోని ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



నిజామాబాద్ జిల్లా లో డివిజన్ల వారిగా జరిగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులను సూచించారు. నిజామాబాద్ నగరంలోని 28వ డివిజన్ గాజుల్ పేటలో ప్రజాపాలన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో గత పదేళ్ల నుండి ఒక్క ఇండ్లు కూడా అర్హులైన వారికీ చెందలేదని రాష్ట్ర ప్రభుత్వం 3500 ఇండ్లతో పాటు మరో 3500 ఇండ్లు కేటాయించి జాగా లేని వాళ్లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి గాను ఏడా దికి 3500 చొప్పున ఇండ్లు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుత కింద సొంత జాగా ఉన్న పేద లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన జాబితాలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని వార్డు సభలో అధికారులు,కమిటీ సభ్యులు పరిశీలించి సరి చేయాలనీ,అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పార్టీలకు అతీతంగా ప్రజలకు అందించాలన్నారు.కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డు లేక చాలా మంది గరిబోళ్ళు సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయాలనీ సూచించారు.గత ప్రభుత్వం మాదిరిగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టకుండా త్వరత గతిన లబ్దిదారుల అందరికి సంక్షేమ ఫలాలు అందించలని డిమాండ్ చేసారు.గత ప్రభుత్వంలాగే ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశంతో కేవలం లబ్దిదారుల ఎంపిక జాబితాకే పరిమితం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటే ప్రజల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఇల్లెందుల మమత,ప్రభాకర్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి




### జాతీయ బాలిక దినోత్సవ సదస్సులో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి ఛైర్మెన్ కమతం అంజయ్య

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెద్దూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు విద్యా ప్రాధాన్యత గురించి వివరిస్తు బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు విద్యనే బాలికల్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచు తుందని తెలిపారు జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు బాలిక విద్య పరిష్కారం చూపుతుందని అన్నారు చైల్డ్ మ్యారేజ్ ల గురించి మాట్లాడుతూ వయస్సు నిండకుండానే పెండ్లి చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు పసి వయస్సులో బాలికలు చదువుకు దూరమైతే పెద్దలు వారిని పెండ్లికి దగ్గర చేస్తారని అన్నారు తెలిసి తెలియని వయస్సులో ప్రేమ పేరుతో ఇంట్లోంచి పారి పోయి పోక్సో బాధితులుగా బాలికలు మారుతున్నారని తెలిపారు ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై ఎప్పటి కప్పుడు దృష్టి సారించి పిల్లలు తప్పు దారి పడకుండా చూడాలని కోరారు స్కూల్ డ్రాపౌట్ కావడం బాల్య వివాహాలు చదువులో వెనుకబాటు పౌష్టికాహార లోపాలు బాలికల్ని దయనీయ పరిస్థితుల్లోకి నెడుతున్నాయని తెలిపారు హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ సంవత్సరం బాలిక విద్యపై పని చేయనున్నట్లు తెలిపారు హెల్పింగ్ హార్ట్స్ ప్రధాన కార్యదర్శి దాసరి తిరుమల మాట్లాడుతూ బాలికల ఆత్మరక్షణ కోసం గత నాల్గు నెలలుగా కర్ర సాము శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు ప్రతి బాలిక కర్ర సాము నేర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల సైకాలజిస్ట్ పున్నం చందర్ ఖాజా నిజాముద్దీన్ చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ పరమేశ్వర్ ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తులు రమాదేవి గుండెల్లి రవీందర్ తోట శ్రీనివాస్ జనగాం రాజమల్లు లకావత్ ఉమా నాగుల వీణ బైరివాణిశ్రీ కడార్ల కల్పన నందాల శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతిని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి లో ఈనెల 28 నుండి జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి వాల్ పోస్టర్ ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముందుగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను రాజన్న కండువా కప్పి సన్మానించారు రెండు రోజులపాటు జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు రావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బండి కొండయ్య గుంటి కొమురయ్య రొండి శేఖర్ బండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ గడికోటను సందర్శించిన ప్రియాంక చోప్రా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



దోమకొండ మండల కేంద్రంలోని గడి కోటలో కొలువుదీరిన మహాదేవుని ఆలయాన్ని బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా దర్శించుకున్నారు. శుక్రవారం ఆమె ఆలయంలో సోమసూత్ర శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గడికోటలోని అద్దాలమేడ తదితర ప్రాంతాలను సందర్శించారు.

## ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో రాజకీయ చైతన్యం వెల్లి విరుస్తుంది

నీలగిరి వార్త:-



నిజాంబాద్ పట్టణంలో బాపూజీ వచనాలయం డైరెక్టర్ మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ కొవ్వూరి జగన్ గుప్తా మాట్లాడుతూ ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో షబ్బీర్యాలీ కైలాస్ శ్రీనివాస్ రావు ద్వయం ఆధ్వర్యంలో వైశ్య రాజకీయ చైతన్యం వెల్లి విరుస్తుందని . ముఖ్యంగా కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైశ్యులు చాలా మంది రాజకీయాలకు వచ్చారని ఇకముందు కూడా వస్తున్నారని ఇదిఎంతో శుభ సూచకమని. ఎవరికి వైశ్యులకు ఏ సహాయం కావాలన్నా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని. కొవ్వూరి జగన్ గుప్త తెలియజేయడం జరిగింది.

## కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మొగిలిపల్లి భూమేష్ గుప్తా



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి పట్టణంలో పట్టణ వైశ్య సంఘానికి జరిగిన ఎలక్షన్స్లో ఏకగ్రీవంగా గెలిచిన మొగిలిపల్లి భూమేష్ గుప్తా. తన ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన పెద్దలకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావుకు మరియు ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన భూమేష్ గుప్త.

## సమ్మక్క సారలమ్మ వన దేవతలులను దర్శించుకున్న మంత్రులు సీతక్క, సురేఖ, ఎంపీ బలరాం నాయక్



ములుగు నీలగిరి వార్త.

శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లకు గిరిజన పూజారులు, ఎండోమెంట్ అధికారులు సన్నాయి, డోలువాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు.

# స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వారిని గడగడలాడించిన నేతాజీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏ వి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ సంజీవ గారు మాట్లాడుతూ నేతాజీ ఒక గొప్ప జాతీయవాది, పోరాటయోధుడు భారత స్వతంత్రం రావడం కోసం జాతీయ కాంగ్రెస్ లో చేరి పోరాటం సాగించి శాంతియుతంగా స్వాతంత్రం లభించదని గ్రహించి ఇండియన్ నేషనల్ ఆర్మీని ఆజాద్ హింద్ ఫౌజ్ ను సింగపూర్లో స్థాపించి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించను ఇందుకోసం మహిళా/) నారిశక్తి శక్తిని కూడా ఏర్పాటు చేయడం జరిగినది. నేతాజీ అప్పట్లో యువతను మీరు మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నీకు స్వతంత్రాన్ని ఇస్తా అనే స్లోగంతో ఎంతోమందిని మోటివేట్ చేసి స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసి బ్రిటిష్ వారిని గడగడలాడించినా యోధుడు, ధీరుడు, ప్రజ్ఞాశాలి మన నేతాజీ దేశానికి స్వతంత్రమే ముఖ్యమ దాని తర్వాతే ఏదైనా అని తాను ఇండియన్ సివిల్ సర్వీస్ లో ర్యాంకు సాధించి ఉన్నత పోస్టును కూడా వదులుకొని స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు ఈరోజును వీరి జయంతిని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు . కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేతాజీ జీవితం నేటి యువతకు ,ప్రపంచ యువతకు కూడా ఒక ఆదర్శంగా నిలుస్తాడు ఎందుకంటే ఎందుకంటే స్వతంత్రం ఒకరు ఇచ్చేది కాదు అది తీసుకునేది అని జాతీయతా దేశము ముఖ్యము తర్వాతే ఏదైనా ఇప్పటి యువత లో దేశభక్తి లోపిస్తుందని అన్ని సమస్యలకు ఇదే కారణమని కావున దేశం, కోసం సమాజం కోసం సేవ చేయాలని ఆయన బాటలో యువత నడవాలని నడవాలని తద్వారా భారతదేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అనిత ,వై చండీశ్వర్, డాక్టర్ వి శ్రీధర్, డాక్టర్ గోపి, రమ్య, స్వప్న సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్ ,చిరంజీవి ,నికిత ,రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నెహ్రు యువ కేంద్ర వరంగల్ వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో మై భారత్ వాలంటీర్లకు ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగించిన వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ. వరంగల్ నెహ్రా యువ కేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశానుసారం నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ వీక్ సందర్భంగా శుక్రవారం తాళ్ల పద్మావతి ఫార్మసీ కాలేజ్ లో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిథులు వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ నెహ్రూ యువ కేంద్ర ఏ సిటీ బానోతు దేవిలాల్ డైరెక్టర్ తాళ్ల వరుణ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావుఅధ్యాపకులు నెహ్రూ యువ కేంద్ర మై భారత్ వాలంటీర్లకు రోడ్ సేఫ్టీ అవగాహనతో గొప్ప సందేశాన్ని ఇస్తూ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ రూల్స్ పట్ల శిక్షణ పొందిన వాలంటీర్లు రోడ్డు భద్రత సంస్థ ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీకు నుంచి 31 తారీకు వరకు రోడ్డు భద్రతపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రతి వాహనదారుడు నేను మంచి స్థితిలోనే బండి నడుపుతున్నాం అనుకుంటాడు కానీ ఎదుటి వచ్చే వాహనం ఎలా వస్తుందో తెలవదు అటువంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరించి తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు అనంతరం ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాల నివారిద్దాం రోడ్డు భద్రతా మనందరి బాధ్యత ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం పోలీసులకు సహకరిద్దామని తెలియజేస్తూ ఈ యొక్క ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు యువజన సంఘాలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ నేతలను సత్కరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో :

ఇటీవల కాలంలో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన నగర అధ్యక్షులు యలమందల జగదీష్ , ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తుమ్మల క్యాంపు కార్యాలయంలో శాలువా తో సత్కరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయి బ్రాహ్మణులందరు కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరానికి ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు తో పాటు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఆహ్వానించ నున్నట్లు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి24

ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హొ3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మితాలి మధు స్మిత

**తెలంగాణ మార్కెట్ యార్డ్స్ అడ్తి అండ్ కమిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటకం పెంటయ్య**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శుక్రవారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ మితాలి మధు స్మిత ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో చాంబర్ మాజీ అధ్యక్షులు తెలంగాణ మార్కెట్ యార్డ్స్ అడ్తి అండ్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కటకం పెంటయ్య, అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్ రెడ్డి లింగారెడ్డి , చిల్లిస్ సెక్షన్ అధ్యక్షులు, రాజేష్.డి.కరాణి లు కలిసి 194%ు% సెక్షన్ ప్రకారం టిడిఎస్ వసూలు అడ్తిదారులకు వర్తించదని ఈ విధంగా టిడీఎస్ విధించడంపై అభ్యంతరాలను తెలియజేస్తూ అడ్తిదారులు రైతుల ప్రతినిధులని వారి ఉత్పత్తుల క్రయవిక్రయాలలో సహకరిస్తూ కమిషన్ మాత్రమే రైతుల నుండి తీసుకుంటున్నందున టీడీఎస్ అడ్తిదారుల నుండి వసూలు చేయడం న్యాయ సమ్మతం కాదని ఈ విషయంలో అడ్తిదారుల నుండి టీడీస్ వసూళ్లు నిలుపుదల చేసి న్యాయం చేకూర్చాలని విన్నవిస్తూ వినతి పత్రం సమర్పించినారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ త్వరలో తగిన నిర్ణయం తీసుకొని స్పష్టత ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు ఛాంబర్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

# బాలికలకు విద్య, చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ అంశాలపై అవగాహన సదస్సు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా. వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే న్యాయ సేవా సదన్ లో బాలికలకు విద్య, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత తప్పనిసరి అని తెలిపారు. లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం సమాజం లోని బాలికలందరూ విజ్ఞానవంతులై, చురుకుగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహాలను నిరోధించి, హింస నుంచి వారిని రక్షించడానికి కుటుంబం, మిత్రులు, ఉపాధ్యాయులు అంతా కృషి చేయాలని సూచించారు. బాలికలపై ఎటువంటి అత్యాచారాలు జరిగినా, వేధింపులకు గురైనా 1098, 100 మరియు 9391907362 నెంబర్లకు సమాచారం అందిస్తే సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు మాట్లాడుతూ " బాలికా సంరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తాయని, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలను న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని, ప్రతి నెలలో ప్రతి పాఠశాలను ఒకసారి సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సలీమా మాట్లాడుతూ "గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారితో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిర్మోహమాటంగా తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని లేదా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి సలహాలు, సూచనలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం పోస్టర్ను న్యాయమూర్తులు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సలీమా, సి.డబ్ల్యూ.సి. చైర్ పర్సన్ వసుద ,వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల.జీవన్ గౌడ్, మాతంగి.రమేష్ బాబు విడుదల చేశారు. చిన్న పిల్లల అక్రమ రవాణా బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన లఘు చిత్రాలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ జిల్లాల న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, షీ టీం, భరోసా, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్స్ సుజాత, సువర్ణ, వెంకన్న, విద్యాశాఖ నుండి సుభాష్, వరంగల్ హనుమకొండ జిల్లాల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు బాలల సంరక్షణ విభాగంలో పనిచేయుచున్న వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గ వీడుకోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



వర్ధన్నపేట నీలగిరి వార్త.

వర్ధన్నపేట పురపాలక సంఘ వార్డు మెంబర్లుగా పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకోగా నేడు వర్ధన్నపేట టౌన్ పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించిన పాలకవర్గ వీడుకోలు సమావేశం లో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టిక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లందరికీ శాలువాతో సత్కరించి షీల్డ్ ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట పురపాలక సంఘం కు మొట్టమొదటి పాలకవర్గంగా ఒక ప్రత్యేకతతో రాష్ట్రస్థాయిలో అవార్డు తెచ్చుకున్న గుర్తింపు సైతం వర్ధన్నపేట పాలకవర్గానికే చెందింది.. వర్ధన్నపేట గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు చేసిన రోడ్డు వెడల్పు మధ్యంతరంగా నిలిచిపోవడంతో, మున్సిపాలిటీగా ఆవిర్భవించడంతోనే మొదటి ప్రయత్నంలోనే,సాహసోపేతమైన రోడ్డు వెడల్పు కార్యక్రమం మొదలు కొని పురపాలక సంఘం నూతన భవనం నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , దోబీ ఘాట్, తదితర అభివృద్ధి పనుల కోసం పాలకవర్గం గత ఐదు సంవత్సరాలు ఎనలేని సేవ చేశారు, వారి వీడ్కోలు సమావేశంలో పాల్గొనడం ఒక్కింత బాధాకరంగా ఉన్న ప్రజాస్వామ్యంలో ఐదు సంవత్సరములకు ఒకసారి రాజకీయ పదవి విరమణ పొందడం సర్వసాధారణమే, కానీ అన్ని పురపాలక సంఘంలో కంటే గొప్పగా వర్ధన్నపేట పురపాలక ఎనలేని అభివృద్ధి పనులు చేసిందని పాలకవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు పాతవాళ్ల యొక్క సలహాల సూచనలపై వర్ధన్నపేట పురపాలక సంఘంను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి వారి యొక్క సహాయ సహకారాలు కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. నా సొంత నిధులతో అకేరు వాగు తాత్కాలికంగా రైతులకు కోసం మరమత్తులు చేయించానుఅన్నారు. వర్ధన్నపేట పురపాలక సంఘానికి అమృత్ పథకం క్రింద 34కోట్లు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి 4 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అంగోతు అరుణ, వైస్ చైర్మన్ కొమండ్ల ఎల్లెందర్ రెడ్డి, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎమ్మార్వో, ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయి

**క్రీడాలతో నూతన ఉత్తేజం కలుగుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**



స్టేషన్ ఘనపూర్ నీలగిరి.

జఫర్ గడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. యువత చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, శారీరక, మానసిక దృఢత్వాని పెంచుకోవాలని తెలిపారు. క్రిడలలో గెలుపు ఓవటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శుక్రవారం వరంగల్ నగరంలో ఇటీవల మరణించిన కుటుం బాలను చకిలం చంద్రకళ , దరిపెల్లి రంగ నాయకమ్మ , పరామర్శించి చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# కార్పొరేట్ మెడికోవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్పొరేట్ హాస్పిటల్ అయినా మెడికోవర్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని 27వ డివిజన్ లో శ్రీ గోవిందరాజ గుట్ట ప్రాంగణం రుద్రమాంబ హై స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఈసీజీ, బ్లడ్ టెస్ట్ ,షుగర్ టెస్ట్, యూరిన్ టెస్ట్, బిపి చెకప్, వెయిట్ చెకింగ్, చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ అయినా ప్రజల ఆరోగ్యాల పట్ల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిర్వర్తిస్తున్నందుకు హాస్పిటల్ యాజమాన్యానికి 27వ డివిజన్ ప్రజలు కృతజ్ఞత భావంతో ఉంటారని భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు అనేకం నిర్వహిస్తారని భరోసా భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజర్ ప్రవీణ్, కోఆర్డినేటర్ కోట సురేష్, ఖల్నాయక్, శరత్, సాగర్ ,శివ, విజయ్, రాజు, ధనలక్ష్మి, వాణి, అరుణ, సుజాత, డివిజన్ పరిధిలో దాదాపు 200 మంది ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 24



టి.వి.9 21వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్లో అంగరంగ వైభవంగా జరిగాయి.. టి.వి9 న్యూస్ చానల్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని 21వ సంవత్సరం లోకి అడుగుపెట్టింది. సీనియార్టీ కి గుర్తింపు..వార్షికోత్సవ వేడుకల్లో సీనియర్ ఉద్యోగులకు టి.వి9 మేనేజ్మెంట్ ఐదు గ్రాముల గోల్డ్ కాయిన్ ను బహుకరించారు.. టి.వి9సంస్థ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న ఖమ్మం జిల్లా టి.వి9 కెమెరామెన్ అప్పారావుకు టి.వి9 వైస్ చైర్మన్ రాముురావు గారు,టి.వి9 గ్రూప్ సంస్థల సీఈఓ వరుణ్ దాస్ గారు, మేనేజింగ్ ఎడిటర్ రజనీ కాంత్ గారు జ్ఞాపిక, గోల్డ్ కాయిన్ బహుకరించి సన్మానించారు.. 21 ఏళ్ల పాటు టి.వి9 సంస్థకు సేవలు అందించిన అప్పారావును ప్రశంసించారు.. ఈ సందర్భంగా టి.వి9 సహ ఉద్యోగులు అప్పారావుకు అభినందనలు తెలిపారు..

# ఘనంగా వద్దిరాజు రవిచంద్ర గారి జన్మదిన వేడుకలు



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 24

రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారి పుట్టినరోజు సందర్భంగా, రవి గారు ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని వారి అభిమానులు సుంకర చిరంజీవి, తోట రమేష్ గార్ల సహకారంతో నల్లమల రంజిత్ ఏర్పాటు చేశిన అన్న క్యాంటిన్, ఖమ్మం నందు రవి గారి అభిమానులు కేక్ కట్ చేశిన అనంతరం ఈరోజు క్యాంటీన్ లో ఏర్పాటు చేశిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో 250 మెంబర్స్ కి భోజనాలు పెట్టటం జరిగింది... ఈ కార్యక్రమం లో శంకర్,నరేష్,అరుణ,ఉదయ్,వెంకన్న,రవి గారి అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు



ఖమ్మం నీల గిరి వార్త బ్యూరో జనవరి 24

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులు అందుకున్నారు.ఎంపీ రవిచంద్ర తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ గారిని శుక్రవారం సాయంత్రం కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు.ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.

# నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 500 మీటర్ల జెండా ర్యాలీ



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 24

జనవరి 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో దేశభక్తి , ఐక్యతా , స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు , ఉపాధ్యాయులు 500 మీటర్ల జెండా ర్యాలీని నిర్వహించారు . జడ్పీ సెంటర్లో ప్రారంభమై చర్చి కాంపౌండ్లో ముగిసిన ఈ ర్యాలీలో 150 మందికి పైగా విద్యార్థులు , ఉపాధ్యాయులు , సిబ్బంది చురుగ్గా పాల్గొని ర్యాలీ పొడవునా దేశభక్తి , ఐక్యత నినాదాలు చేస్తూ ఉత్సాహంగా త్రివర్ణ పతాకాన్ని పట్టుకున్నారు . ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , డీజీఎం రమణా రెడ్డి, ఏజీఎం రాంకీ , ఆర్ ఐ , క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ రేఖ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరసింహారావు లు పాల్గొని మాట్లాడారు . నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ ద్వారా ఈ కార్యక్రమం యువ తరాన్ని ఐక్యత , బాధ్యత , దేశభక్తి విలువలతో ప్రేరేపించడానికి ఒక సమిష్టి కృషిని ప్రదర్శించిందని కొనియాడారు . దేశం యొక్క గొప్ప వారసత్వాన్ని జరుపుకోవడంలో , జాతీయ అహంకార భావాన్ని పెంపొందించడంలో , రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గౌరవించాలని , పటిష్టమైన , సమ్మిళిత దేశం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు . ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు , ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరం అన్నారు . ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు డీజీఎం రమణారెడ్డి , ఏజీఎం రాంకి అభినందించారు . ర్యాలీలో పాల్గొన్న యువకుల ఉత్సాహాన్ని వారు ప్రశంసించారు .

# శారద విద్యాలయంలో వరల్డ్ ఎడ్యుకేషన్ డే.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం వరల్డ్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా వరంగల్ లోని శారదా స్కూల్లో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పిల్లలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది మన చుట్టూ ఉన్న వాళ్లలో విద్య లేని వారికి కొందరికైనా తమ పేరు నెంబర్లు చదవడం రాయడం నేర్పిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బోనగిరి రాజన్న సౌత్ ఇండియా వైస్ చైర్మన్ గుండా సంతోష్ సభ్యుడు నాగరాజు స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ గుమ్మడవెల్లి సురేష్ %హీూ. దీవం%. పాల్గొన్నారు సుమారు 200 మంది విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి -24:

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొనిజూలై నెలలోపు ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
మున్నేరు నదిరిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో ఉపయోగించే సిమెంట్, ఐరన్, కాంక్రీట్, మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన సందర్భంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రకియ జరుగుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఆర్.ఐ. వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో, జనవరి -24:



బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి, ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని, ఆర్బిఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని, అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి, బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.
చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేయాలి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 24

గ్రామ సభల ద్వార కాంగ్రెస్ చాతకాని తనం బయట పడింది
మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
తెలంగాణ భవన్ - బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం



కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు రోజులుగా చేస్తున్న హడావుడి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేశామని అని భావిస్తున్నారు,ఇందిరమ్మ కమిటీల పేరుతో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు బ్లాక్ షీప్ ప్రోగ్రాములు అని కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకుటుంన్నారు, గ్రామ సభల్లో ఏ ఒక్క చోట కూడా గొడవలు లేకుండా గ్రామ సభలు నిర్వహించలేదు.ఏ ఒక్క గ్రామ సభల్లో కూడా ఏ ఒక్క ఎమ్మెల్యేలు కానీ మంత్రులు పాల్గొనలేదు, ప్రజలు గ్రామ సభల్లో పేరు రాగానే ఇళ్లు, రేషన్ కార్డులు వచ్చాయని భావిస్తున్నారు, లిస్ట్ లో ఎలిజిబుల్ లిస్ట్ చదవడం లేదని లిస్ట్ చదివితే అక్కడే అధికారులకు, నాయకుల గుడ్డలు ఊడదీసి కొడతారు,ఇళ్లలో పనులు చేసుకునే వారికి మాత్రం పేరు రాలేదు కాని ఇంటి యజమానులకు మాత్రం లిస్ట్ లో పేరు వచ్చింది,ఇందిరమ్మ కమిటీ వాళ్ళు బీఆర్ఎస్ పార్టీ ని మినహాయించి, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, టీడీపి పార్టీలు కలిసి కమిటీలు వేశారని, ఆ కమిటీ వాళ్ళు కూడా ధర్నా లు చేస్తామని చెప్తున్నారు,కొన్ని చోట్ల ఇందిరమ్మ కమీటి వాళ్లే కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి,గ్రామ సభలను వ్యతిరేకిద్ధమంటే మేమే ఘర్షణలకు బాధ్యులం అంటారని వ్యతిరేకించడం లేదు,ప్రజలే స్వచ్ఛందంగా గ్రామ సభల్లో తిరగబడ్డారు.ఘర్షణ లు వెనక బి ఆర్ ఎస్ ఉందని చెప్పడం అవివేకంకాంగ్రెస్ పార్టీ దగుల్బాజి సర్వేల వలన ఘర్షణలు చెలరేగుతున్నాయి,చమీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడ మీ సర్వే నీ వ్యతిరేకిస్తున్నారు, దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు వారికి దరఖాస్తు తీసుకున్నట్లు ఎటువంటి రశీదు కూడా ఇవ్వడం లేదు,ఖమ్మం లో ప్రభుత్వ పెన్షన్ లు తీసుకునే వారికి కూడ లిస్ట్ లో పేర్లు వచ్చాయి,
ఇక రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు లో పర్యటించినప్పుడు ఇది నిరంతర ప్రక్రియ లిస్ట్ లో పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు, అస్సలు పేదోడు మాత్రం లిస్ట్ లో పేరు రాదు ప్రభుత్వ ఉద్యోగస్తులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రభుత్వ పెన్షన్ లు తీసుకునే వారికి మాత్రం లిస్ట్ లో పేరు వస్తుంది,మేము ఏ ఒక్కరినీ రెచ్చగొట్టడం లేదు, ఏ మంత్రి, ఎంఎల్ఏ లు గ్రామ సభల్లో కూర్చొన్నారా!బీ ఆర్ ఎస్ కు డిపాజిట్ లు కూడా దక్కవు అంటున్నారు, నీకు నిజంగా చేతనైతే నువ్వు రాజీనామా చేసి ఎన్నికలకు రా మా కందాళ ఉపేందర్ రెడ్డి పై పోటీ చెయ్ నీకు డిపాజిట్ కూడా రాదు.బి ఆర్ ఎస్ పై అవాకులు చవాకులు పేలుతున్నారు..ప్రతి గ్రామ సభ దగ్గర పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు పోలీసుల బందోబస్తు లేకుంటే ప్రజలు మిమ్మల్ని కొడతారని భయమా ,పోలీసులను పెట్టీ గ్రామ సభలు పెట్టే పరిస్థితికి వచ్చింది,కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ విడిచి పెట్టదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, భరోసా లో ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది.
మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య :
కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ ప్రదేశాల్లో, జ్యోతి రావు పులే భవన్ లో దరఖాస్తుల స్వీకరణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో మంత్రుల ద్వారా స్వీకరణ, కల్లెక్టర్ల ద్వార గ్రేవేన్స్ డే లో స్వీకరణ, ఇన్ని విధాలుగా స్వీకరించాక - హామీల అమలుకు మాత్రం చేతులు రావట్లేదు.
చోద్యం చూస్తున్నారు.
420 హామీలు ప్రకటించి, మీరు కూడా అలానే తయారైన వైనం కనపడ్తుంది. ఇన్ని లక్షల దరఖాస్తులు వచ్చాక మీరు, పరిశీలించడానికి ఎంత సమయం తీసుకుంటారు.
ఈ నెల 26వ తారికున తుది జాబితా విడుదల చేస్తాం అని ప్రకటించారు, మరి గ్రామ సభలు అయ్యేదాకా దరఖాస్తులు చేసుకోమన్నారు, మరి వాటిని కూడా దీనిలో చేరుస్తారా!
ఈ సమావేశం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల (ఆర్ జె సి) కృష్ణ, మాజీ తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఖమ్మం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ %ఒ% కార్పొరేటర్ కర్నాటి కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు బాదావత్ బాలాజీ, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, ఉద్యమకారులు పగడాల నరేందర్ %ఒ% తదితర నాయకులు పాల్గొన్నారు.
విలేకర్ల సమావేశం అనంతరం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో వద్దిరాజు రవిచంద్ర చే కేక్ కట్ చేయించారు.

# భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 8న అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 8న అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం జరగనున్నట్లు శ్రీ జీయర్ మఠం అధ్యక్షులు తెలిపారు. 20,000 మంది భక్తులతో విరాట్ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి నేతృత్వంలో ఒకేసారి 20వేల మంది భక్తులతో కలిసి పారాయణం చేయనున్నట్లు తెలిపారు. భగవద్గీతలో భీష్ముడు పాండవులకు ప్రవచనం చేసిన విష్ణు సహస్రనామ పారాయణం చేసిన రోజు భీష్మ ఏకాదశి రోజు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భద్రాచలంలోని జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు భద్రాద్రి ఆలయం నుంచి ఊరేగింపుగా సీతారాములతో బయలుదేరి జూనియర్ కళాశాల మైదానం వరకు వెళ్లి అక్కడ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. పారాయణానికి వచ్చే భక్తులకు ఉచితంగా విష్ణు సహస్రనామ పుస్తకాన్ని ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# గ్రామసభను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

వాజేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి,ప్రతి గ్రామసభలో స్థానికుల సలహాలు సూచనలు తప్పక తీసుకోవాలి, లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూసుకునే బాధ్యత అధికారులదే అని సూచించారు. వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామసభలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని అధికారులు నమోదు చేస్తున్న సమాచారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు నిజమైన అర్హులకు నష్టం లేకుండా ప్రభుత్వం అందించే పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

# పూజారి చావుకు కారణమైన యువకుడికి జీవిత ఖైదు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పూజారిపై దాడి చేసిన ఘటనలో సయ్యద్ హుస్సేన్ కు పాపం పండింది. వరంగల్ పోచమ్మ మైదానం దగ్గర సాయిబాబా ఆలయంలో అర్చకుడిగా పనిచేసిన సత్యనారాయణపై 26 అక్టోబర్ 2018న దాడిలో గాయపడ్డ పూజారి నవంబర్ 1న చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందాడు.నిందితునికివరంగల్జిల్లా కోర్టుజీవితఖైదు విధించింది.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ కార్యాలయం ప్రారంభోత్సవం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోదెం వీరయ్య కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య . ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.